తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
నల్లగొండ - సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA-SURYAPET
YADADRI BHUVANAGIRI
గురువారం, 17 అక్టోబర్ 2024



# నేటి నుండి ఉర్స్ ఉత్సవాలు

- ఉత్సవాలకు సిద్ధం చేసిన ఉర్సు కమిటీ సభ్యులు
- విద్యుత్ దీపాలతో ముస్తాబైన లతీఫ్ సాబ్ గుట్ట
- గుట్ట సమీపంలో వెలిసిన వ్యాపార సంస్థలు



ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ

నేటి నుండి 19 వరకు నిర్వహించనున్న సయ్యద్ లతీప్ ఉల్లా షా ఖాద్రి ఉర్స్ ఉత్సవాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నల్గొండ పట్టణంలోని సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్స్ ఉత్సవాలు గతంలో కంటే ఇంకా బాగా నిర్వహించేలా ప్రణాళికతో ముందుకెళ్లాలని



# చుక్కల్లో నిషా..

## గుప్పుమంటున్న గుడుంబా..
## ఏరులైపారుతున్న మద్యం..

- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ షాపులు
- కష్టమర్లకు బెల్ట్ షాపుల ఖాతా కిక్కు
- పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు
- నిబంధనలకు తిలోదకాలు..
- ఎక్కడా కనిపించని తనిఖీల వ్యవహారం

నిద్రావస్థలో అబ్కారి శాఖ



తుంగతుర్తి అక్టోబర్ 16(ప్రజాజ్యోతి)

బావమరిది: బావా... ఎన్ని రోజులైంది.. మా ఊరోచ్చి పద పద నీకు మంచి పార్టీ ఇస్తా.!బావ ఈ టైంలో (రాత్రి 11:00 గంటలు) ఎక్కడికి వెళ్తాంలే
బావమరిది: ఎంత మాటన్నావ్ బావా... మా ఊర్లో, మా మండలంలో ఎప్పుడంటే.. అప్పుడు మందంటే..మందు, గుడుంబా అంటే గుడుంబా. కాకపోతే క్వార్టర్ కు రూ.30 ఎక్కువ బావ. ఇది తుంగతుర్తి మండలం వ్యాప్తంగా మద్యం ఏరులై పారుతున్న వైనం. అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా గల్లీకో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తూ అందినకాడికి దండుకుంటోంది. నివాస గృహాలు, చిన్న, చిన్న కిరాణా షాపుల్లోనూ కావలసినంత మద్యం దొరుకుతోంది.
వైన్స్ షాపుల్లో సమయం ప్రకారం మద్యం లభ్యమవుతుండగా బెల్టు షాపుల్లో 24 గంటలు అందుబాటులో ఉంటోంది. ఎప్పుడంటే అప్పుడు... ఏ బ్రాండ్ అంటే ఆ బ్రాండ్ వైన్ షాపుల మాదిరి ఇళ్లలోనే లభ్యం అవుతోంది. కిలోమీటర్ల మేర దూరంలోని వైన్స్ షాపులకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఐదో, పదో ఎక్కువిస్తే ఇంటి పక్కనే మద్యం దొరుకుతోంది.

2 లో

# 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీని చేసి తీరుతాం

## రైతు సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలు అమలు

## ప్రీమియం చెల్లించి రైతు పంట బీమా ఇచ్చే విధంగా చర్యలు



- రేషన్ కార్డుల ద్వారా అందరికీ సన్న బియ్యం
- రైతులు ఆయిల్ పామ్ సాగు పై దృష్టి సారించాలి
- తర్వాత నల్గొండలో ఆయిల్ ఫామ్ ఫాక్టరీ ఏర్పాటు
- ధాన్యాన్ని ఎండబెట్టి తీసుకొస్తే 24 గంటల్లో కొనుగోలు

### రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రజాజ్యోతి ప్రతినిధి /నల్గొండ

రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తూ ఇచ్చిన మాట ప్రకారం మొదటి పంట కాలంలోనే 31 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీని చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ఎల్ బి సీ బత్తాయి మార్కెట్ యార్డ్ లో ఎన్ డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ గడచిన 5 సంవత్సరాలలో రైతుకు ఏ బ్యాంకులో ఎంత బాకీ ఉన్నా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నదని, క్యాబినెట్ నిర్ణయం ప్రకారం 22 లక్షల

# గ్రామీణ రహదారులకు మహర్దశ

- హుజూర్ నగర్ కోదాడ నియోజకవర్గాల అంతర్గత రహదారుల నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్
- 40 కోట్ల నిధులు మంజూరు చేయించిన మంత్రి ఉత్తమ్
- హుజూర్ నగర్ గ్రామీణ రహదారులకు 25 కోట్లు
- కోదాడ గ్రామీణ రహదారులకు 15 కోట్లు

హుజూర్ నగర్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)



హుజూర్ నగర్ ,కోదాడ నియోజక వర్గ పరిధిలోని గ్రామాలలో అంతర్గత రహదారులకు మహర్దశ పట్టింది. దశాబ్దకాలంగా కనీసం మరమ్మతులకు కుడా నోచుకోని ప్రాంతాల్లో కొత్తగా రోడ్డు నిర్మాణాలకు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి 40 కోట్ల నిధులను మంజూరు చేయిస్తూ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ చేయించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి చేపట్టిన నూతన రహదారుల నిర్మాణంలో బాగంగా జీ. ఓ.నెంబర్ 593(11/10/2024) విడుదలైన ఉత్తర్వులలో రెండు నియోజకవర్గాలకు చెందిన

# చుక్కల్లో నిషా..

తుంగతుర్తి అక్టోబర్ 16(ప్రజాజ్యోతి)

వైన్స్ షాపులకు అనుబంధంగా మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో వైన్స్ షాపుల నిర్వాహకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో వైన్స్ షాపు పరిధిలో కనీసం 30 చొప్పున బెల్టు షాపులు అనుబంధంగా పని చేస్తున్నాయి. తమ టార్గెట్లు చేరుకొనేందుకు బెల్టు షాపులను ఏర్పాటు చేయిస్తూ, అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా వైన్స్ షాపుల నిర్వాహకులే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వైన్స్ షాపుల నుంచి ఎమ్మార్పీ ?ధరలకు కొనుగోలు చేస్తున్న బెల్టు షాపుల నిర్వాహకులు ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.20 అదనంగా వసూలు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు. బెల్ట్ షాపు నిర్వాహకులు ఖాతాలు పెట్టి తాగిన తర్వాత అయిన బిల్లు కంటే ఎక్కువగా రాసుకొని పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి.



### అక్రమంగా సిట్టింగ్‌లు ఏర్పాటు...

బెల్టు షాపుల్లో సిట్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నా పట్టించుకొనేవారు లేరు. ఆహార పదార్థాలు తయారు చేస్తూ మందుబాబులకు అందజేస్తున్నారు. బెల్టు షాపుల మధ్య పోటీ పెరగడంతో కస్టమర్లను ఆకర్శించేందుకు ఇళ్లలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్ల మాదిరిగా బెల్టు షాపుల్లో చికెన్, మటన్, గుడ్లు, ఆమ్లేట్, తదితర ఆహార పదార్థాలను వండి అందజేస్తున్నారు.

### నిద్రావస్థలో అబ్కారీశాఖ...

విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్నా అబ్కారీశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించు కోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల నిర్లిప్తతతో మద్యం కల్తీ కూడా జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా బెల్టు షాపుల్లో మద్యం కల్తీ విపరీతంగా జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. కల్తీ మద్యం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది. అయినా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. వైన్స్ షాపులు, బెల్టు షాపుల నుంచి మామూళ్లు అందుకుంటున్న అబ్కారీశాఖ అధికారులు మద్యం మత్తులో జోగుతున్నారనే బహిరంగ ప్రచారం జరుగుతోంది.

### గుప్పుమంటున్న గుడుంబా

గుడుంబా రహిత మండలం గా అబ్కారీశాఖ ప్రకటించింది. అయితే గుడుంబా తయారీ, విక్రయాలు మండలంలో కనుమరుగు కాలేదు. ఇటీవల అక్కడక్కడ దాడులు జరిపి గుడుంబా స్థావరాలను ధ్వంసం చేయడమే దీనికి నిదర్శనం. అంతేగాకుండా గుట్టు చప్పుడు కాకుండా విక్రయానికి తరలిస్తున్న గుడుంబాను స్వాధీనం చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. అయినా అబ్కారీశాఖ అడపాదడపా దాడులు మినహా, పూర్తిస్థాయిలో అరికట్టే చర్యలు తీసుకోవడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని బెల్ట్ షాపులను అరికట్టడంతోపాటు గుడుంబా తయారు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నేటి నుండి ఉర్స్ ఉత్సవాలు

మొదటిపేజీ తరువాయి..

ఉన్నతాధికారుల ఆదేశాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని అన్ని సౌకర్యాలతో ఏర్పాటుచేసి విద్యుత్ వెలుగులతో అలంకరించారు. ఉత్సవాలకు వచ్చే ప్రజలకు అవసరమైన తాగునీరు,శానిటేషన్ వంటి అన్ని సౌకర్యాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. కుల మతాలకు అతీతంగా వివిధ రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో పాల్గొంటారు. నేడు గంధం ఊరేగింపు ఉంటుంది. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా, శాంతియుతంగా ఉత్సవాలు జరిగేలా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. స్థానిక మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలకు అన్ని శాఖల అధికారులు ప్రత్యేకంగా పాల్గొని ఉత్సవాలు విజయవంతానికి ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేశారు. ఉర్సు ఉత్సవాలు జరిగే చోట పార్కింగ్, క్యూ లైన్ల ఏర్పాటు, బ్యారికేడింగ్ వంటివి ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో బందోబస్తుకు గార్డును ఏర్పాటు, ట్రాఫిక్ ను నియంత్రించడం సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు ఉన్నత అధికారులు పాల్గొంటారు.



# గ్రామీణ రహదారులకు మహర్దశ

మొదటిపేజీ తరువాయి..

గ్రామీణ ప్రాంతాలలో 37.60 కిలోమీటర్ల నూతన రహదారుల నిర్మాణాలు చేపట్టనున్నారు.
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్ నగర్ నియోజకవర్గానికి 25 కోట్ల నిధులు మంజూరు కాగా, ఉత్తమ్ పద్మావతీ ప్రాతినిధ్యం వహిస్తున్న కోదాడ నియోజకవర్గానికి 15 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. హుజుర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో 23.90 కిలోమీటర్లు మేర అంతర్గత రహదారులు నిర్మించనున్నారు. నియోజకవర్గ పరిధిలోని గడ్డిపల్లి బరెల్ గ్రౌండ్ నుండి బొలిశెట్టి గూడెం మీదుగా కొనాయిగూడెం వరకు 7 కిలోమీటర్ల దూరం నిర్మించనున్న బి.టి.రోడ్ కు రూ.7.20 కోట్లు ,గరిడేపల్లి నుండి సీతారాంతండా వరకు 5 కిలోమీటర్ల కు గాను రూ.5.10 కోట్లు ,నెరేడుచర్ల మండలం దిర్శించర్ల నుండి ముత్యాలమ్మ కుంట మీదుగా చిట్టివారిగూడెం వరకు 2.90 కిలో మీటర్ల కు గాను రూ.3.20 కోట్లు, మఠం పల్లి మండలం కామాక్షికుంట తండా నుండి చెన్నాయిపాలెం వరకు 2 కిలోమీటర్లకు గాను రూ.2.20 కోట్లు, అదే మండలం బక్కమంతులగూడెం నుండి అల్లిపురం వరకు 3 కిలో మీటర్లకు గాను రూ.3.10 కోట్లు,చౌటపల్లి మండలం అల్లిపురం వరకు 4 కిలోమీటర్లకు గాను రూ.4.20 కోట్లు మంజూరు అయినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.
అదే విదంగా కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండలం నాయకుగూడెం నుండి విబలాపురం వరకు 3.20 కిలో మీటర్లకు గాను రూ.3.50 కోట్లు, అదే మండలం అన్నారిగూడెం మఱ్ఱి చెట్టు నుండి కరక్కాయలగూడెం వరకు 2 కిలోమీటర్ల దూరానికి గాను రూ.2.30 కోట్లు, నడిగూడెం మండలం వల్లాపురం నుండి కేశవాపురం వరకు 2 కిలోమీటర్లకు గాను రూ.2.00 కోట్లు, నారాయణపురం నుండి కే.ఆర్.సి పురం వరకు 3.40 కిలోమీటర్లకు గాను రూ.3.20 కోట్లు, మోతె మండలం నామావరం నుండి సీతానగరం వరకు 4 కిలో మీటర్ల దూరానికి గాను రూ.4.00 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ వెల్లడించారు. ఇటీవల కురిసిన భారీ నుండి అతి భారీ వర్షాలకు అంతంత మాత్రమే ఉన్న గ్రామీణ అంతర్గత రహదారులు పూర్తిగా దెబ్బతిన్న నేపధ్యంలో స్థానిక ప్రజలు,ప్రజాప్రతినిధులు సంయుక్తంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ దృష్టికి తీసుక రాగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తనదైన శైలిలో యుద్ధ ప్రాతిపదికన అధికార యంత్రాంగంతో సమీక్షలు నిర్వహించి అంచానలు రూపొందించి నిధులు మంజూరు చేయించారు.
రెండు నియోజకవర్గాలకు చెందిన గ్రామీణ ప్రాంతాల అంతర్గత రహదారుల నిర్మాణాలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేయించడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

## 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీని
# చేసి తీరుతాం

మొదటిపేజీ తరువాయి..

తెల్ల కార్డులు కలిగిన రైతులకు ఇది వరకే 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తూ వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. ఈ నెలాఖరు నాటికి తెల్ల కార్డులు లేని 4 లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో రుణమాఫీ డబ్బులు జమ చేస్తామని తెలిపారు. 2 లక్షల రూపాయల పైన రుణాలు ఉన్న రైతులకు కూడా రుణాలు మాఫీ చేసేందుకు షెడ్యూల్ ప్రకటిస్తామని,ఎట్టి పరిస్థితులలో ఈ పంట కాలంలోనే 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీని చేసి తీరుతామని మంత్రి స్పష్టం చేశారు. దీంతోపాటు ,పంట కాలానికి 7500 రూపాయల రైతు బంధు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని,ఎన్ని ఇబ్బందులు వచ్చినా రైతు బంధు ఇస్తామని వెల్లడించారు. అలాగే ఈ సంవత్సరం నుండే రైతు పంటల బీమా ను సైతం అమలు చేస్తామని, రైతులు ఏ పంట వేసిన ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతు పంట బీమా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో భాగంగా రైతులు ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,పత్తి ని సైతం అలాగే తేవాలని,ఈ సంవత్సరం తెలంగాణలో కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండి దేశానికి అన్నం పెట్టే విధంగా తెలంగాణ తయారుకానుందని తెలిపారు. జనవరి నుండి రేషన్ కార్డుల ద్వారా అందరికీ సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, అందుకే సన్న రకాలకు మద్దతు ధర తో పాటు, 500 రూపాయల బోనస్ వస్తుంది అని అన్నారు. ఆయిల్ ఫామ్ వల్ల మంచి లాభాలు, దిగుబడి ఉన్నందున రైతులు ఆయిల్ ఫామ్ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని,నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం 10 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ వేసారని ,ప్రతి ఎకరాకు లక్షన్నర నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆయిల్ ఫామ్ ద్వారా ఆదాయం వచ్చే అవకాశం ఉందని, అందువల్ల రైతులు ఆయిల్ పామ్ తోటలు వేయాలని ఆయన కోరారు. ఇంకా 70 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు వేసే అవకాశం ఉందని,5 సంవత్సరాలలో తెలంగాణలో 10 లక్షల ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేయాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. కరీంనగర్, మెదక్, మహబూబ్నగర్లలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తున్నామని,తర్వాత నల్గొండలో ఫాక్టరీ కట్టిస్తామని వెల్లడించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులకు న్యాయం చేసేందుకు, రైతు సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. రైతు రుణ మాఫీ లో భాగంగా ఇప్పటి వరకే 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని, నల్గొండ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యం పండుతుందని,



రైతులు ధాన్యాన్ని ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే 24 గంటల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించే ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్ ఎల్ బి సి వద్ద గతంలో బత్తాయి కోసం నిర్మించిన షెడ్డులో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. అనంతపూర్ తర్వాత నల్గొండ జిల్లాలోనే అత్యధికంగా బత్తాయి సాగు జరుగుతుందని ,సుమారు 50000 ఎకరాలలో బత్తాయి సాగు చేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భాగంగా నల్గొండ జిల్లాలో 375 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకే 152 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, ఈ వారం చివరి వరకు అన్ని కేంద్రాలు ప్రారంభిస్తామని, కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే యంత్రాలు,తూకం యంత్రాలు,లారీలు,హమాలీల వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎంపీడీవో, ఏపిఎం, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ల ద్వారా ప్రతి కేంద్రానికి ఒక ఇన్చార్జి ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. పత్తి కొనుగోలు లో భాగంగా జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లులు ఉండగా, రెండు కేంద్రాలు పెండింగ్లో ఉన్నాయని,ఈ సంవత్సరం 3,52,000 మెట్రిక్ టన్నుల పత్తి మార్కెట్ కి వస్తుందని అంచనా వేయడం జరిగిందని ,బుధవారం నుండి జిల్లాలో పత్తి కొనుగోలును ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఎన్డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోనిరమేష్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, స్థానిక కౌన్సిలర్ అలివేలు, డిసిసిబి డైరెక్టర్ సైదులు, పిఏసిఎస్ డైరెక్టర్లు, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్,మార్కెటింగ్ జిల్లా అధికారి ఛాయా దేవి, ఆర్డీవో శ్రీదేవి, ఎన్ డి సి ఎం ఎస్ మేనేజర్ నాగిళ్ళ మురళి, డిఎస్పీ శివరాం రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.

# దేశంలోనే అభివృద్ధి,సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలపాలి

-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, నల్గొండ ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

-గత ప్రభుత్వం గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

నిడమనూరు,అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):అభివృద్ధి,సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, నల్గొండ ఇన్చార్జి మంత్రి తుమ్మల













నాగేశ్వరరావు,రోడ్లు%డ%భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు అన్నారు.అదేవిధంగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు జయవీర్ రెడ్డి అధ్యక్షతన మాట్లాడుతూ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

జిల్లామార్కెటింగ్ అధికారి ఛాయదేవి ఆధ్వర్యంలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ, వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పాలకవర్గం సభ్యులుగా మన్నెం శంకర్, పాల్వాయి చంద్రశేఖర్ రెడ్డి, మెండె వెంకటేశ్వర్లు, వంగాల అనిల్ కుమార్ రెడ్డి, సపావత్ శ్రీను,ఎండి యాకూబ్ అలీ, పొలగాని పరుశురాం,అనుముల మంజుల, కూరపాటి సైదులు,గంగుల గురువయ్య,రేపాల మధుసూదన్,బెలిదె అశోక్ లు ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, నల్గొండ ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రోడ్లు%డ%భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు రైతులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి సేవలందిస్తామని అన్నారు.గత ప్రభుత్వంలో గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నిడమనూరు మండల కేంద్రంలో బుధవారం బాలాజీ ఫంక్షన్ లో నిడమనూరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు 2 లక్షల రూపాయల లోపు రుణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు .ఇప్పటివరకు రూ.18వేల కోట్లను రైతుల అకౌంట్లలో జమ చేస్తామన్నారు .దీపావళి పండుగ లోపు తెల్లకార్డులు లేని నాలుగు లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో రూ.2 లక్షల రూపాయలు జమ చేస్తామన్నారు.రూ.2 లక్షలకు మించి రుణాలు తీసుకున్న వారికి కూడా రుణమాఫీ చేస్తామని తెలిపారు దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తమ ప్రభుత్వం ఒకే పంట కాలంలో పెద్ద మొత్తంలో రూ.31వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. నల్గొండ జిల్లాలో ఎస్ఎల్ బి సి టన్నేల్ ద్వారా జిల్లా అంతటికి సాగు నీరు అందిస్తామనితెలిపారు . రాష్ట్రంలో రైతుబంధు,పంటల బీమా, రైతు భరోసా ఇస్తామని తెలిపారు. రైతులు ఆయిల్ ఫామ్ తోటలను పెద్ద ఎత్తున సాగు చేయాలన్నారు .ఈ ఏడాది రాష్ట్రంలో రెండు లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు వేశారన్నారు.10 లక్షల ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసే అవకాశం ఉందన్నారు. ఆయిల్ ఫామ్ తోటల్లో అంతర పంటలు సాగుచేసి రైతులు లాభాలు పొందవచ్చని తెలిపారు.అంతేకాక ప్రభుత్వం ఆయిల్ పామ్ తోటలకు ఎకరాకు రూ 50వేలు సబ్సిడీ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలు రావాల్సిన అవసరం ఉందన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం ఆయిల్ ఫామ్ లో దేశంలోనే ముందుండాలని మంత్రి ఆకాంక్షించారు. దేశంలో 70 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు పండించేందుకు అవకాశం ఉందన్నారు.రైతులందరూ ఆయిల్ పామ్ తోటలు వేసుకొని లబ్ధి పొందాలని కోరారు.అనంతరం రోడ్లు%డ%భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ రైతులకు సేవ చేసే అవకాశం, రైతులకు అలాగే ప్రభుత్వానికి వారధిగా పనిచేసే అవకాశం మార్కెట్ కమిటీలకు ఉంటుందని అన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ కి పూర్తి సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వం రూ.150 కోట్లతో కులమతాలకు అతీతంగా ఇంటెగ్రేటెడ్ హాస్టళ్లను నిర్మిస్తున్నామన్నారు. అదేవిధంగా రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్నప్పటికీ ప్రతి నెల మొదటి తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని అన్నారు. అదేవిధంగా రూ.70 కోట్ల రూపాయలతో ముకుందాపురం-అల్వాల్ రోడ్డుకు వచ్చే వారంలో టెండర్లు పిలవన్నున్నారు .నల్గొండ జిల్లాకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా రూ.516 కోట్లు రోడ్లకు కేటాయించారు.గతంలో రహదారులను రెన్యువల్ చేసిన పాపాన పోలేదని ,తాము వచ్చిన తర్వాత అన్ని రోడ్లను రెన్యువల్ చేస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం ఎస్ఎల్ బిసిని 10 ఏళ్ల ఆపేందని తాము వచ్చిన తర్వాత తిరిగి ఎస్ఎల్ బిసీ పనులు మొదలు పెట్టినట్టు వెల్లడించారు.అనంతరం నల్గొండ ఎంపి కుందురు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు మంచి పేరు తీసుకురావాలని,అలాగే సేవ చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు.మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు రావడం..అదేవిధంగా నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయడం శుభ పరిణామం రైతులు బాగున్నప్పుడే అందరు బాగుంటారని, అలాంటి రైతు సంక్షేమం కోసం మార్కెట్ కమిటీలు పనిచేయడం సంతోషమని అన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీకీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా కలెక్టర్ సి .నారాయణరెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయదేవి , డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, మాజీ. జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బైరెడ్డి వెంకట్ రెడ్డి,మాజి ఎంపిపి యడవెల్లి రంగశాయిరెడ్డి, వల్లభ్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు ముంగిశివమారయ్య, నర్సింగ్ విజయ్,కొండా కృష్ణవేణి శ్రీనివాస్ రెడ్డి,అంకతి వెంకటరమణ, పసుపులేటి సైదయ్య నాయుడు,చెరక శ్రీనివాస్, మోసాలశ్రీను,పేరుమాల కృష్ణయ్య, దయాకర్ రెడ్డి,నామిరెడ్డి సంతోష్ రెడ్డి, నంద్యాల రంగారెడ్డి,చల్లమల అమరెందర్ రెడ్డి,పెద్ది రెడ్డి సర్వోత్తమ రెడ్డి, తోటపల్లి శ్రీనివాస్ రెడ్డి,బారెడ్డి యాదగిరి రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు

## పద్మశాలికి చేయూత ఆధ్వర్యంలో బియ్యం అందజేత

ఆలేరు, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి): ఇటీవల అనారోగ్యంతో మరణించిన మహేశ్వరం రాధమ్మ కుటుంబ సభ్యులను పద్మశాలికి చేయూత సభ్యులు పరామర్శించారు. ఆలేరు పట్టణంలోని శివాలయం



వీధిలోని మహేశ్వరం రాధమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన సభ్యులు తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రాధమ్మ కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు డాక్టర్ చింతకింది మురారి, డాక్టర్ సి.హెచ్ వెంకటయ్య, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జల రమేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు తదితరులు ఉన్నారు.

## పేద ప్రజల గొంతుకగ ప్రజానాట్యమండలి

-జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

హుజూర్ నగర్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి): ప్రజానాట్యమండలి అనేది పేద ప్రజల గొంతుక అది ఒక సజీవ ప్రవంతి అని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ లోని సిపిఐ కార్యాలయం అనుమాల లింగయ్య భవన్ లో జరిగిన తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశంకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ భారతదేశంలో గత ఎనిమిది దశాబ్దాలుగా పేద ప్రజల గొంతుకగా ప్రజానాట్యమండలి నిలిచిందని, నాటి బ్రిటిష్ పాలకులు చేస్తున్న దురాగతాలను, అలాగే తెలంగాణలో నిజాం నవాబు సృష్టించిన అరాచకాలను, వారి దుశ్చర్యలను కళారూపాలుగా మలచి ప్రజలను చైతన్య పరుస్తున్న క్రమంలో ప్రజా కళాకారుల ధాటికి నాటి ప్రభుత్వాలు



నిలువెల్లా వణికిపోయి ప్రజానాట్యమండలిని నిషేధించారని ఆ తరువాత 1974లో తిరిగి ప్రజానాట్యమండలి పునరుద్ధరించి సరిగ్గా నేటికీ 50 సంవత్సరాలు అయిన సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాంతాలలో కళాజాతాలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి కులం పేరుతో, మతం పేరుతో సమాజాన్ని బీటలు వారుస్తున్న మతోన్మాద బీజేపీ నిజరూపాన్ని ప్రజలకు వివరించాలని మతం వేరు, రాజకీయం వేరు అని ప్రజలకు తెలియపరచి వారిని చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రజా నాట్యం మండలి కళాకారులపై ఉన్నదని ఆయన ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా నాట్యమండలి అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ అధ్యక్షత వహించగా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు, ప్రజానాట్యమండలి నిర్మాణ బాధ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు, పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరంమల్లీశ్వరి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపన బోయిన వెంకటేశ్వర్లు, గోవిందు, ఈసం రాములు, భద్రాచలం తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు ఆత్మహత్య

ఆత్మకూర్ ఎం అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):



ఆత్మకూరు మండల కేంద్రంలో మెరుగు (కావాలి) కృష్ణ వారి చిన్న కుమారుడు అయిన మెరుగు నరేష్ (19) ప్రస్తుతం భువనగిరి శ్రీ వైష్ణవి కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుకుంటున్నాడు. బుధవారం రోజున మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో నరేష్ మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ సల్మాన్ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## హంస ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసిన ఎస్కే చాంద్

రామన్నపేట అక్టోబర్ 16 ప్రజా జ్యోతి:
రామన్నపేట పట్టణ కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాల లో కడు బీద బాలికలను ఎంపిక చేసి వారికి తన వంతు సహాయంగా



ఆర్థిక సహాయం హంస ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు, తెలంగాణ ఉద్యమ నేత, హంస ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్థిక సహాయం అందజేశారు మాట్లాడుతూ ఇష్టంతో చదివితే ఎంత కష్టంగా ఉన్నా చదువు వస్తుందని అన్నారు నేటి బాలలే రేపటి పౌరులను కొనియాడారు బీద విద్యార్థులు గుర్తించి వారికి ఆర్థిక సహాయం చేయాలని దాతలను ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలోఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## తండ్రి చూపిన మార్గం...సేవే పరమార్థం...!

మిర్యాలగూడ, అక్టోబర్ 16,( ప్రజాజ్యోతి ): ప్రజాసేవలో తండ్రి చూపిన బాటలోనే పయనిస్తూ అందరి చేత మన్ననలు పొందుతున్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ ఆర్) తనయులు సాయి ప్రసన్న కుమార్, ఈశ్వర గణేష్ కుమార్



లు. బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి అనేక రకాలుగా పేద ప్రజలకుసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం పట్టణంలోని గీత మందిర్ కాలనీకి చెందిన నిరుపేద విద్యార్థి ముచ్చర్ల మనీష్ కుమార్ కు లాప్ టాప్ ఉచితంగా అందజేశారు. ఇంజనీరింగ్ ( బిటెక్ )నాలుగవ సంవత్సరం చదువుతుండగా లాప్ టాప్ కొన్న ఆర్థిక స్తోమత లేకపోవడం తో తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే తనయులు సుమారు లక్ష రూపాయల విలువైన లాప్ టాప్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉచితంగా అందజేశారు. ఉన్నత చదువులు చదివి కుటుంబానికి మిర్యాలగూడకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎమ్మెల్యే తనయుల సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, బలుగూరు వెంకట్, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల చేనేతకు ముప్పు తప్పదు.

రామన్నపేట అక్టోబర్ 16 ప్రజా జ్యోతి.
రామన్నపేట రైల్వే స్టేషన్ కు ఆనుకొని ఆదాని గ్రూప్ ఆఫ్ కంపెనీ ఏర్పాటు చేయబోతున్న అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల చేనేత



పరిశ్రమకు ముప్పు తప్పదని పద్మశాలి సంఘం మండల గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్, పట్టణ అధ్యక్షులు రచ్చ యాదగిరి ఆందోళన వ్యక్తం చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదిత ప్రాంతంలోని గేట్ బుధవారం పద్మశాలి సంఘం, చేనేత కార్మిక సంఘం, చేనేత వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామన్నపేట ప్రాంతం ఎంతో ప్రశాంతంగా ఆరాధకరమైన వాతావరణం ఉంటుందని, రామన్నపేట, బోగారం, ఇంద్రపాలనగరం, వెల్లంకి, సిరిపురం, జనంపల్లి గ్రామాలలో చేనేత వృత్తి చేసుకొని జీవనం సాగించేవారు అధికంగా ఉన్నారన్నారు. నూలుకు రంగులద్ది, అలుగుచాపడం, ఆరబెట్టడం తదితర పనులన్నీ ఆరుబయటే చేస్తారని, సిమెంటు దుమ్ము గాలిలో లేచి వచ్చి వాటిపై పడితే, వస్త్రం నాణ్యత లోపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఆరోగ్యాలు కూడా దెబ్బతింటాయని కుటుంబాలు చిన్న భిన్నం అవుతాయని వారన్నారు. కాలుష్యాన్ని వెదజల్లే ఈ సిమెంట్ పరిశ్రమను నెలకొల్పుటకు అనుమతి వద్దని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఎట్టి పరిస్థితులలో ఈ పరిశ్రమను నెలకొల్పకుండా అడ్డుకుంటామని, ఈనెల 23న నిర్వహించే ప్రజాభిప్రాయ వేదికకు తరలివచ్చి ముక్తకంఠంతో ముక్తకంఠంతో వ్యతిరేకిస్తామని వారన్నారు. అనంతరం స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిపురం గ్రామ మాజీ సర్పంచ్



అప్పం లక్ష్మీనర్సు, పద్మశాలి సంఘం నాయకులు జెల్లా శ్రీనివాస్, కైరం కొండ నాగభూషణం, పున వెంకటేశం, జెల్ల వెంకటేష్, గంజి చంద్రయ్య, మహేశ్వరం, అశోక్, గంజి అశోక్, చలమల్ల రమేష్, అఖిలపక్ష నాయకులు, పర్యావరణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 6న తుది ఓటరు జాబితా విడుదల

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 16(ప్రజా జ్యోతి)
మీటింగ్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమీక్షించారు.



ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఈనెల 29న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచూరించడం జరుగుతుందని, అందుకు సంబంధించి మార్పులు, తొలగింపులు కోసం ఈ నెల 29 నుండి వచ్చే నవంబర్ 28 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే డిసెంబరు 24 న మార్పులు తొలగింపులు దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వచ్చే జనవరి 6 న తుది ఓటర్ల జాబితా ప్రచూరించడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, తొలగింపులు కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో తహసిల్దారు, ఆర్డిఓ కార్యాలయాలలో, ఓటరు నమోదు అధికారి కార్యాలయాలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, %ష్ట్రజూ://జశీవతీం.వఎఱ.స్త్రశీజ.అఅ% ఆన్లైన్ ద్వారా అంతేకాకుండా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. లెవెల్ అధికారికి అన్ని రాజకీయ పార్టీల వారు బూత్ స్థాయి ఏజెంట్లు సహకరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సంబంధించి తుది ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం గత సెప్టెంబర్ 20 నాటికి మొత్తం 13,391 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వీటిలో 8605 ఆమోదించబడ్డాయని, 2407 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయని, మిగిలిన 2377 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని, వారి వివరాలను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి సమర్పించాలని ఈ సందర్భంగా వారిని కోరారు.
సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు బట్టు రామచంద్రయ్య, బట్టుపల్లి అనురాధ, ఆబోతుల కిరణ్ కుమార్, రత్నపురం బలరాం తదితరులు పాల్గొన్నారు.

## బిసి విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల కోరుతూ సీఎం కు ఉత్తరాల వినతి

మిర్యాలగూడ, అక్టోబర్ 16,( ప్రజాజ్యోతి ):
బీసీ విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం ముఖ్యమంత్రి కార్యాలయానికి ఉత్తరాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి ఎంతోమంది పేద విద్యార్థు చదువుకుంటూ ఉన్నారని గత మూడు సంవత్సరాలుగా బీసీ విద్యార్థుల కు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో బీసీ విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు నాలుగువేల కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని అన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను పూర్తిస్థాయిలో విడుదల చేసి ప్రతి పేదవాడికి విద్య అందేలా చూడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎర్రవెల్లి గంగాధర్, రాయించు నరసింహ, చిలకల మురళి యాదవ్, మహేశ్వరం నరేష్, శైలేందర్,రాములు,సైదా నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## కొలనుపాక గౌడ సంఘం అధ్యక్షునిగా మాసపాట రాజు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులు

ఆలేరు, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి): ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బుధవారం జరిగిన గౌడ సంఘం ఎన్నికలలో



అధ్యక్షుడిగా మాసపాట రాజు గౌడ్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజు గౌడు మాట్లాడుతూ కార్డు లేని గీత కార్మికులకు కార్డులు మంజూరుకు కృషి చేస్తానని, వృత్తిలో భాగంగా చెట్లు ఎక్కి గౌడ సోదరులకు సేఫ్టీ మోకులు, సంఘ అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గౌడ సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, గీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ అంజిరెడ్డికి సన్మానం

ఆలేరు, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి): ఆలేరు మండల తహసిల్దార్ అంజిరెడ్డిని మండల రేషన్ డీలర్స్ సంఘం నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఇటీవల బదిలీపై ఆలేరు మండల



తహసిల్దారుగా పదవి బాధ్యతలు స్వీకరించిన అంజిరెడ్డికి మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు దూడల రోశయ్య ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్, మండల డీలర్లు వంగరి శివకుమార్, గుజ్జ అశోక్, గ్యార ఎల్లయ్య, ఎలుగల శివ, సుక్క సుధాకర్, ముద్దేపాక శరత్, ఈరసారపు వెంకటేష్, సూదగాని బిక్షపతి, దశరథ తదితరులు ఉన్నారు.

## నిత్యవసర ధరలకు అనుగుణంగా రైస్ మిల్ డ్రైవర్ల వేతన అలవెన్సులు పెంచాలి

హుజూర్ నగర్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి): పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా రైస్ మిల్ డ్రైవర్ల వేతన అలవెన్సులు పెంచాలని రైస్ మిల్లర్లు యాజమాన్యాన్ని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కోరారు. బుధవారం రైస్ మిల్లులు పరిశ్రమ ప్రాంతంలో జనరల్ బాడీ సమావేశం మామిడి వీరబాబు అధ్యక్షతన జరిగింది. గతంలో చేసుకున్న రైస్ మిల్ డ్రైవర్ రెండు సంవత్సరాలు వేతన అలవెన్సులు అగ్రిమెంట్ ఈనెల 31. 10. 2024 నాటికి పూర్తవుతున్నందున తిరిగి అగ్రిమెంట్ చేసుకొనుటకై రైస్ మిల్ డ్రైవర్ జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా గతంలో ఉన్న వేతనం పై నెలకి 3000/బి రూపాయలు పైన పెంచాలని అలవెన్స్ లని పెంచాలని తీర్మానం చేసుకోవడం జరిగింది.



మిగతా కార్మిక సంఘాలతో చర్చించి గతంలో మాదిరిగానే ఐక్య సంఘటనగా పోరాడాలని తీర్మానం చేయండి జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకన్న, మామిడి వీరబాబు, శీలం శ్రీ హరి, గుంటి రాంబాబు, నాగరాజు, ఆకం రామారావు, నరసింహారావు, బాలకృష్ణ, డిప్లా వీరయ్య, శ్రీను, వెంకన్న, ఎలమంచి తదితరులు పాల్గొన్నారు.

# పి డి ఎస్ యు అర్ధ శతాబ్దపు సభను విజయవంతం చేయాలి

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కరపత్రం ఆవిష్కరణ చేస్తున్న పిడిఎస్యు నాయకులు

ఆలేరు అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి): పి డి ఎస్ యు ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 18న ఆలేరు పట్టణంలోని దినేష్ గార్డెన్ లో జరిగే సన్నాహక సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఆ సంఘం పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం నాగరాజు, బెజాడి కుమార్ బుధవారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సన్నాహక సభ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతిశీల భావాలతో, ర్యాగింగ్ భూతానికి వ్యతిరేకంగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జార్జి రెడ్డి స్థాపించిన పి.డి.ఎస్.యు 50 ఏళ్లుగా నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. యాదాద్రి జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని, తెలంగాణ పోరాటంలో, స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ సాధనలో ఎన్నో అక్రమ కేసులను, నిర్బంధాలను అనుభవించి వెనుకడుగు వేయకుండా ప్రభుత్వానికి ఎదురు నిలబడిందని, జార్జి రెడ్డి స్థాపించిన పిడిఎస్యు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ చెరువుతో రాష్ట్రవ్యాప్తంగా బలమైన నిర్మాణాన్ని ఏర్పరచాలని, ఆ పోరాటాలను మెరికల్ లాంటి వీర కిశోరలను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఏళ్ల పోరాటం చేస్తూ విద్యార్థుల కోసం పనిచేస్తున్న పిడిఎస్ 50 ఏళ్లు నిండిన సందర్భంగా ఈనెల 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించే సభ విజయవంతం కోసం 18న ఆలేరులో సన్నాహక సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం చేసేందుకు విద్యార్థులు, మేధావులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరు ఉదయ్, ప్రవీణ్, మురళి, కుమార్,




శ్రావణి, సంధ్య, రాజు, కిరణ్, మల్లేష్, మాధురి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల ఓటర్ జాబితా డిసెంబర్ 30న విడుదల

### జిల్లా కలెక్టరు హనుమంత్ కే జెండగే

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 16(ప్రజా జ్యోతి) కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో ఆయన వివిధ రాజకీయ పార్టీల



ప్రతినిధులతో వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ నియోజక వర్గం ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై సమీక్షించారు. భారత ఎన్నికల సంఘం వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ నియోజక వర్గం ఎన్నికలకు సంబంధించి రివిజన్ షెడ్యూలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. వచ్చే నవంబరు 6 వ తేదీ ఫారమ్ 19 దరఖాస్తుల స్వీకరణకు ఆఖరు తేదీ అని తెలిపారు. నవంబరు 23 న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని, వీటిపై మార్పులు, తొలగింపులు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తులు నవంబరు 23 నుండి డిసెంబరు 9 వరకు స్వీకరించడం జరుగుతుందని, వచ్చే డిసెంబరు 25 న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, డిసెంబరు 30 వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని భువనగిరి, చౌటుప్పల్ డివిజన్ లకు సంబంధించి ఇప్పటి వరకు 16 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. భువనగిరి డివిజన్ లో 12 పోలింగ్ కేంద్రాలు, చౌటుప్పల్ డివిజన్ లో 5 పోలింగ్ కేంద్రాలతో మండలానికి ఒక్కటి చొప్పున మొత్తం 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటైనట్లు తెలిపారు. సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు బట్టు రామచంద్రయ్య, బట్టుపల్లి అనురాధ, ఆబోతుల కిరణ్ కుమార్, రత్నపురం బలరాం తదితరులు పాల్గొన్నారు.

# టి.ఆర్ ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం

### - కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు తడక వెంకటేశ్వర్లు

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) టి.ఆర్ ఫౌండేషన్ ఆపదలో అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకం అని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు తడక వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం




చేశారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో
టి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలోని మరుగుదొడ్ల పునర్నిర్మాణం కోసం సుమారు లక్ష ఇరవై వేల పైచిలుకు రూపాయలతో పునర్నిర్మాణం పనులు చేపట్టి కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు తడక వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు పోచంపల్లి కో-ఆపరేటర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి ఉపాధ్యాయుడు సిరికొండ నరసింహ టి.ఆర్ ఫౌండేషన్ యువసేన అధ్యక్షుడు వాళ్ళందాస్ ప్రవీణ్ కుమార్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, రప్పల శ్రీనివాస్ గుండు ఉప్పలయ్య కుడికాల బాల నరసింహ తాటి నరసింహ డైరెక్టర్ కొండమడుగు ఎల్ల స్వామి కట్కూరి పాండురంగం ఐజాస్ తడక వెంకటేష్ పాలాది యాదగిరి వలం దాస్ నవీన్ కుమార్, తంగళ్ళ మల్లేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ సీనియర్ నాయకురాలు ఇబ్రహీంపట్నం అంజమ్మ జింకల స్వరూప వంగూరు పాండు జింకల జై సూర్య మందుల యాదగిరి విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ర్యాలీని ప్రారంభించిన మార్కెట్ డైరెక్టర్

తిరుమలగిరి (సాగర్), అక్టోబర్ 16, (ప్రజాజ్యోతి): హాలియా మార్కెట్ కమిటీ పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ కార్యకర్తల ర్యాలీని మార్కెట్ డైరెక్టర్ అంగోత్ పాండు నాయక్ బుధవారం మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. రైతులకు అన్నివిధాలుగా





అండగా ఉంటానని అన్నారు. నా ఎన్నికలకు సహకరించిన పార్టీ పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అంగొత్ బాలు నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అంగోత్ నరేష్ నాయక్, యువజన సంఘం నాయకులు ధరావత్ హరి నాయక్, మహేష్, శంకర్, వినోద్, స్వామి, దరావత్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

రామన్నపేట అక్టోబర్ 16 ప్రజా జ్యోతి
రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు వనం చక్రపాణి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఇడం శ్రీనివాస్ మృతునికి పూలమాల లేసి నివాళులర్పించి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం పెద్దలు కోడి పాండునాథ్, జెల్ల యాదగిరి,మండల ఉపాధ్యక్షులు గంజి రంగయ్య,పద్మశాలి సంఘం మాజీ సహాయ కార్యదర్శి పున్న వెంకటేశం పాల్గొన్నారు



## కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదు -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 16,( ప్రజాజ్యోతి ): కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడితే సహించేది లేదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) హెచ్చరించారు. దామరచర్ల మండలం పుట్టలగడ్డ తండాలో ప్రత్యర్థుల దాడిలో గాయపడి, ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రూపావత్ హరి ప్రసాద్ ను బుధవారం పరామర్శించారు. దాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రాజకీయంగా ఎదుగుతున్న హరి ప్రసాద్ పై టిఆర్ఎస్ పార్టీకి చెందిన రాళ్ల దాడి చేయడం పై తీవ్రంగా ఖండించారు. చట్ట ప్రకారం కఠిన చర్యలు పోలీసులు చేపట్టాలని కోరారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులుకొర్ర నాగు నాయక్, అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలు నాయక్, ధీరావత్ రవితేజ నాయక్, రూపాధ్ భాష్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాలల యమ్ బి రికార్డు నమోదు

### భూముల లే అవుట్ క్రమబద్దీకరణ, మండల అభివృద్ధి అధికారులతో జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 16(ప్రజా జ్యోతి) వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి సమీక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద పూర్తి అయిన పనులకు సంబంధించిన యమ్ బి రికార్డులు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.భూముల లే అవుట్ క్రమబద్ధీకరణ సర్వే ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా యల్ ఆర్ ఎస్ ప్రక్రియ పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక ప్రణాళిక అధికారి శోభా రాణి, వివిధ మండలాల మండల అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 21న జరిగే సిపిఎం ఆలేరు పట్టణ రెండవ మహాసభను జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరణ

ఆలేరు, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి): ఈనెల 21న ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ గార్డెన్ లో జరిగే సిపిఎం పట్టణ రెండవ మహాసభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తూ పార్టీ పట్టణ కార్యదర్శి ఎం ఏ



ఇక్బాల్ కరపత్రం ఆవిష్కరించారు. బుధవారం ఆలేరు పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మికుల, పేదల సమస్యలపై పోరాటాలు నిర్వహించే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రెండవ పట్టణ మహాసభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఆలేరు పట్టణంలో సిపిఎం పార్టీకి గొప్ప చరిత్ర ఉందని, అమరుల స్ఫూర్తితో పార్టీ నిరంతరం పీడిత ప్రజల పక్షాన ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిలబడి ఈ ప్రాంతంలో అనేక పోరాటలు నిర్వహించిందని అన్నారు. పార్టీ నాయకత్వంలో పట్టణంలోని పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు కై ప్రజలను ఐక్యం చేసిన పోరాటాల ఫలితంగానే వారికి ఇండ్ల స్థలాలు సాధించామని, పేద రైతులకు, దళితులకు సాగు భూమి సాధించామని గుర్తు చేశారు. నేటి పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలను ఐక్యపరచి భవిష్యత్తులో ఉద్యమాలను నిర్మించేందుకే మహాసభలు వేదిక కానున్నాయని, పట్టణ ప్రజల ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు మొరిగాడి రమేష్, ఘనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు, వడ్డేమాన్ విప్లవ్, చిన్న రాజేష్, బోనగిరి గణేష్, చెక్క పరుశరాములు, ఘనగాని రాజు, ముత్యం రామచందర్, ఎర్ర రాజు, ఎండి ఖలీల్, ఎండి మతిన్ తదితరులు ఉన్నారు.

# నా భర్త ఆత్మహత్య కు కారణమైన వారిపై చర్యలు తీసుకోండి

### పెద్ద మనుషులపై ఫిర్యాదు చేసిన మృతుడి భార్య
### కేసు నమోదు చేసిన పోలీసులు

తుంగతుర్తి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)
గ్రామానికి చెందిన కొంతమంది పెద్ద మనుషులు తన భర్తను అక్రమ కేసులో ఇరికించి మానసికంగా కృంగిపోయేటట్లు చేయడంతో మనస్థాపం చెంది తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని తనకు న్యాయం చేయాలంటూ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన తుంగతుర్తి మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన మృతుడు తాడూరి కృష్ణ (33) భార్య తాడూరి అనిత తెలిపిన వివరాల ప్రకారం తన భర్త అదే గ్రామంలోని ఒక మహిళతో అక్రమ సంబంధం ఉందనే నేపంతో తరచూ గొడవలు జరుగుతున్నాయని తెలిపింది. ఈ విషయంపై గత రెండు నెలల క్రితం తన భర్త అయిన తాడూరి కృష్ణ పై సదరు మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. దీంతో పోలీసులు తన భర్తను స్టేషన్ కు తీసుకువెళ్లి కొట్టారని ఆరోపించింది. దీంతో తన భర్త మానసికంగా తీవ్ర మనోవేదనకు గురయ్యాడని తెలిపింది. ఎలాంటి అక్రమ సంబంధం లేకుండానే తన భర్త పై ఆ మహిళ కొందరి ప్రోద్బలంతో కావాలనే ఫిర్యాదు చేసిందని వాపోయింది. తన భర్త పై కేసు పెట్టడానికి పెద్ద మనుషుల ప్రోత్సాహంతోటే మహిళ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందని తెలిపింది. ఆ గ్రామ పెద్దమనుషులు అయిన చిట్యాల రాఘవరెడ్డి,తొట్ల శ్రీనివాస్, చల్లగుండ్ల వెంకన్న,చల్లగుండ్ల రాములమ్మ, అవిలయ్య లు కాసర బోయిన రేణుక తో కావాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయించారని ఆరోపించింది. అంతేగాక దసరా రోజున చల్లగొల్ల వెంకన్న ఇల్లు తగులబెట్టిన కేసులో తన భర్త పై కేసు పెట్టారని ఆరోపించింది. తన భర్త మనస్థాపానికి గురై ఈనెల 15 న అనగా మంగళవారం మా యొక్క వ్యవసాయ క్షేత్రంలో క్రిమిసంహారక మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడి స్పృహ తప్పి పడిపోయాడని తెలిపింది. దీంతో అతడిని మెరుగైన చికిత్స నిమిత్తం సూర్యాపేట తరలించగా చనిపోయాడని ఆ సమయంలో అతని షర్ట్ జేబులో తన మరణానికి గ్రామంలోని ఏడుగురు పెద్దమనుషులే కారణమని వారి పేర్లు రాసి ఉత్తరాన్ని జేబులో పెట్టుకున్నాడని తెలిపింది. పోలీసులు ఆ ఉత్తరాన్ని స్వాధీనం చేసుకున్నారని తన భర్త ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన గ్రామానికి చెందిన ఏడుగురు పెద్దమనుషులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయవలసిందిగా కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఏడుకొండలు తెలిపారు.

# బీజేపీ గెలుపు దిశగా కంకణ బద్ధులై పని చేయాలి

### –బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి

నాంపల్లి,అక్టోబర్,16(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో బీజేపి మండల పార్టీ అధ్యక్షుడు దాచేపల్లి నరసింహా అధ్యక్షతన బుధవారం బీజేపి సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి హాజరై ప్రసంగించారు.ప్రతి ఒక్క బీజేపి కార్యకర్త కంకణ బద్దులై సభ్యత్వం చేయించాలని,కేంద్ర ప్రభుత్వ పథకాలని ప్రతి ఇంటికి గ్రామ గ్రామాన తీసుకెళ్లాలని అన్నారు.యువతను మహిళలని ఎక్కువగా సభ్యత్వం చేయాలని నాయకులకి సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీ ఆగడాలని ఎండగడుతూ బీజేపి గెలుపు దిశగా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాచేపల్లి నర్సింహా, పోగుల వెంకట్ రెడ్డి, చిరుమామిళ్ల గిరిబాబు, మంటిపల్లి శ్రీశైలం,బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, బొంత వెంకటయ్య, కాంతరెడ్డి, ఈశ్వర్, శ్రీకాంత్, నర్సిరెడ్డి, చంద్ర శేఖర్, కిషన్, మల్లయ్య, లక్ష్మయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి 10 వెల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

రామన్నపేట అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన వనం చక్రపాణి అనారోగ్య కారణంతో మృతి చెందిన నిరుపేదరికాన్ని చూసి మానవతా దృక్పథంతో చెల్లిచి పోయి సాహు హృదయంతో స్పందిస్తూ జిల్లా కాంగ్రెస్ నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్ 10 వెల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు ,విరి వెంట పాల్గొన్నారు వనం కిష్టయ్య, కోడి పాండు నాథ్ ,వనం రవీందర్ , వనం సిద్దేశ్వర్, వనం చిన్న శంకరయ్య,అంతటి మల్లేశం గౌడ్ , ఇప్ప పాండురంగారెడ్డి, జిల్లా శ్రీనివాస్, అర్చనపల్లి అంబదాస్ , గుంజే సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.



## రామన్నపేట విద్యుత్ శాఖ నూతన ఏడి గా కట్ట శ్రీకాంత్

– సన్మానం చేసిన ఎస్సీ ఎస్టీ చౌటుప్పల్ డివిజన్ నాయకులు

రామన్నపేట అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)

రామన్నపేటహావిద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో నూతన ఏడి గా కట్ట





శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టారు. నూతనంగా వచ్చిన ఏడి కట్ట శ్రీకాంత్హాఎస్సీ ఎస్టీహాచౌటుప్పల్ డివిజన్ కమిటీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు చింతపెల్లిహాసూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ముత్యాల బిక్షపతి, సహాయ కార్యదర్శి నరసింహ, జిల్లా నాయకులు లక్ష్మీ నరసింహ, రామన్నపేట సబ్ డివిజన్ లీడర్ దేశపాక అశోక్, రామన్నపేట సెక్షన్ లీడర్ కొమ్ము సైదులు, వలిగొండ సెక్షన్ లీడర్ అశోక్, శ్రీనివాస్, కిరణ్, ముత్యాల మహేష్, దేవేందర్, చిన్నపాక రమేష్, దేశపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు జర్నలిస్టుల సత్కారం

రాజపేట అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలంలోని నమిల గ్రామానికి చెందిన సిల్వేరు బాలరాజు గౌడ్ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులై ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం బుధవారం రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ చేనేత శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పెంట రమేష్, అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింలు కోశాధికారి, కనకుంట్ల శేఖర్, ప్రెస్ ఫోటోగ్రాఫర్ బిర్రు శ్రీనివాసులు, తదితరులున్నారు.



## కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది ఎర్రజెండా ఒక్కటే - మాజీ ఎమ్మెల్యే జూలకంటి

### సిఐటియులో చేరిన 300 మంది కార్మికులు

మిర్యాలగూడ, అక్టోబర్ 16,( ప్రజాజ్యోతి ): ఎర్రజెండా తోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. వివిధ రాజకీయ పార్టీల,కార్మిక సంఘాలకు చెందిన 300 మంది ఎఫ్ సి ఐ హమాలీ



కార్మికులు ఆయా కార్మిక సంఘాలకు రాజీనామా చేసి బుధవారం జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సిఐటియు కార్మిక సంఘం చేరారు. ఈ సందర్భంగా వారికి సిఐటియూ కండువా కప్పి సంఘం లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రైతాంగ, కార్మిక, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నిరంతరం పోరాటం చేస్తుందన్నారు . దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా పేద ప్రజల,కార్మికుల హక్కుల సాధన కోసం అనేక రాజీలేని పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసేందుకు కొత్త చట్టాలను తీసుకు వచ్చిందని ఆ చట్టాల ద్వారా కార్మిక సంఘాలు నిర్వీరం అవుతాయని, కనీసం సంక్షేమ పథకాలు అందవని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త చట్టాలు రద్దు అయ్యేంతవరకు కార్మికులు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. దానికోసం కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. హమాలీ కార్మికులు సొసైటీగా




ఏర్పడి సంఘంలో సభ్యత్వాలు తీసుకొని ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కారం కోసం అధికారులపై ఉద్యమాల ద్వారా ఒత్తిడి తీసుకురావా లన్నారు. కార్మికులు కలిసికట్టుగా ఒకరికి ఒకరు సహకరించుకుంటూ సంఘాన్ని బలోపేతం చేయాలని, నిరంతరం తాను అందుబాటులో ఉండి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు రవి నాయక్, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, హమాలి కార్మికులు లాలు నాయక్, బిక్ష నాయక్, మౌలా, చిన్న, రామారావు, విజయ్, బాలాజీ, చిన్న, బాల, కృష్ణ, చందర్, చత్రు, విల్లు, దిప్లా,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 3వ రోజుకు చేరిన ప్రయివేట్ డిగ్రీ కళాశాలల బంద్

### విద్యార్థులకు మొండి చెయ్యి చూపిస్తున్న కాంగ్రెస్ సర్కార్

### ఫీజు రియాంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలనీ యాజమాన్యల డిమాండ్

భువనగిరి అక్టోబర్ 16(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్,పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బంద్ నేటికీ మూడు రోజులు పూర్తి చేసుకున్నది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రయివేట్ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ లో భాగంగా జేఏసీ సభ్యులు,చిక్క ప్రభాకర్ గౌడ్ మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్,డిగ్రీ పీజీ కళాశాల బంద్ ప్రారంభమై నేటికి మూడు రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాలేదని బకాయి ఉన్న 2021-22, 2022-23 మరియు 2023-24 సంవత్సరాల,రియంబర్స్మెంట్ మరియు,స్కాలర్ షిప్ లనువిడుదల చేయాలనీ డిమాండ్ చేసారు.







ఒకవేళ ఫీజు బకాయిలను విడుదల చేయకపోతే రోడ్డు పైకి వచ్చి అష్ట దిగ్బంధనం చేస్తామని కార్యాచరణ ప్రకటించి రోజు వారిగా కార్యక్రమాలు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వనికి నిద్ర లేకుండ చేస్తామని అన్నారు. అలాగే ఫీజు రియాంబ ర్స్మెంట్ విడుదల చేసే దాక కళాశాలలు తెరిచే ప్రసక్తే లేదని ఈ సందర్భంగాహెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జేఏసీ సభ్యులు సింగణ బోయిన మల్లేశం,కర్తాళ శ్రీనివాస్,శ్రవణ్ రెడ్డి,జహంగీర్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సమాచార హక్కు రక్షణ చట్టం ఆవిర్భావ దినోత్సవం

### సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

కోదాడ టౌన్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి వంగవీటి శ్రీనివాసరావు సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ గోవింద నవీన్ లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని ఆ సంఘ కార్యాలయంలోహాసమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడి చేతిలో సమాచార హక్కు చట్టం బ్రహ్మాస్త్రం లాంటిదని సామాన్యుడికి అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తుందని ప్రతి ఒక్కరూ ఈ చట్టంపై అవగాహన కల్పించుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి వంగవీటి శ్రీనివాసరావు, సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ గోవింద నవీన్, గోపి,ముత్తయ్య, వికిల్, అమీర్, వీరబాబు, నాగ చారి, నాగార్జున, రామారావు, కోట బాబు, గోపి తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేత

మిర్యాలగూడ, అక్టోబర్ 16,( ప్రజాజ్యోతి ): డీఎస్సీ 2024 ద్వారా నియామకం అయ్యి మిర్యాలగూడ మండలానికి కేటాయించబడ్డ 17మంది ఉపాధ్యాయిని ఉ



పాధ్యాయులకు బుధవారం మండల విద్యాశాఖ అధికారి బాలు నియామక పత్రాలు అందజేశారు. పాఠశాలల విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేయాలని, విద్యార్థులకు ఉత్తమ విద్య అందజేసేలా కృషి చేయాలని కోరారు.కొత్తగా నియామకమైన ఉపాధ్యాయుల కు ఎంఈఓ బాలు, పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు మునగాల రామిరెడ్డి, కందుల వెంకట్ రెడ్డి, అనుముల సైదిరెడ్డి, జిల్లా బాధ్యులు మచ్చ రఘు, ధనావత్ అరుణ తదితరులు అభినందనలు తెలిపారు.

## నామమాత్రంగా పంచాయతీ కార్యదర్శుల పై విచారణ.

చండూరు అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) చండూరు గ్రామ పంచాయతీకి సంబంధించిన రికార్డులు మాయమైన ఘటనపై అధికారులు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విచారణ నామమాత్రంగా జరిగింది . ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను పూర్తి ఆధారాలతో విచారణకు



హాజరు కావాలని డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు ఆదేశించగా అనారోగ్యంతో ఒకరు విచారణ కు రాక పోగా మిగతా ఇద్దరు ఎలాంటి రికార్డు లు లేకుండానే విచారణకు హాజరైన్నారు.దీనిపై డి ఎల్ పి ఓ కార్యదర్శులను ప్రశ్నించగా తమకు ముందు పనిచేసిన కార్యదర్శులు తమకు కేవలం బీరువా తాళం చెవి మాత్రమే ఇచ్చారని ఎలాంటి రికార్డులు ఇవ్వలేదని చెప్పటంతో అధికారులు విస్తూపోయారు. కార్యదర్శులు లిఖిత పూర్వకంగా ఇచ్చిన వివరాలతో జిల్లా పంచాయతీ అధికారికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు.

## ఇందిరమ్మ కమిటీలను పూర్తిచేయాలి

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 16(ప్రజా జ్యోతి) ఇందిరమ్మ కమిటీలనుఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అధికారులు సత్వరమే కమిటీలను



పూర్తిచేసి పంపాలని ఎంపీడీ.ఓలకు జిల్లాలో కలెక్టర్ హనుమంతు కే.జండగే ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో కమిటీకి బాధ్యత ఉండటంతో కమిటీలను పారదర్శకంగా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక ముఖ్య ప్రణాళిక అధికారి శోభారాణి,మండల యమ్ పి డి ఓ లు పాల్గొన్నారు.

## అభాగ్యుల ఆకలి తీరుద్దాం

వృధాను అరికడదాం...

– మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజు

నార్కట్ పల్లి అక్టోబర్ 16( ప్రజా జ్యోతి) నిత్యం అనేకమంది ఆకలితో అలమటిస్తున్నారు. వారి ఆకలిని తీర్చడానికి గత ఏడేళ్లుగా నార్కట్ పల్లి పరిసర ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నాం. ఆరు నెలల క్రితం మనం స్వచ్ఛంద సేవా సంస్థ" పేరుతో స్వచ్ఛంద సంస్థను స్థాపించ నిత్యం 100 మందికి బుధవారం మండల కేంద్రానికి చెందిన చిట్యాల రవిచంద్ర– ఉష, చిట్యాల శ్రీనివాస్– పద్మ కూతురు జన్మదిన సందర్భంగా అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## సెల్ ఫోన్ రికవరీ చేసిన పోలీసులు.

నాగారం అక్టోబర్ 16 ప్రజా జ్యోతి. నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామ పంచాయితీ కి చెందిన గుంటకండ్ల ముకుందరెడ్డి సెల్ ఫోన్ పోయినది అని




తేది.24.11.2023 పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగ పోయిన ఫోన్ ను రికవరీ చేసి బాధితుడికి అప్పజెప్పినట్లు విలేకర్ల సమావేశంలో ఎస్సై ఐలయ్య తెలిపారు.ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ వి.వెంకన్న కానిస్టేబుల్ నారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

మిర్యాలగూడ, అక్టోబర్ 16,( ప్రజాజ్యోతి ): విద్యుత్ షాక్ తో పరిక గోపయ్య (44)అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మిర్యాలగూడ మండలంలోని ఎర్రావులపాడు లో జరిగింది. రూరల్



ఎస్సై పిల్లి లోకేష్ కథనం మేరకు గ్రామానికి చెందిన నామ అరుణ్ అనే వ్యక్తి తన పొలం లో మోటార్ పనిచేయకపోవడంతో మరమ్మత్తు చేసేందుకు గోపయ్యను తీసుకువెళ్లాడని, ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఫీజులు వేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో తీవ్ర గాయాల పాలయ్యాడని, చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే గోపయ్య మృతి చెందినట్లు డాక్టర్లు గుర్తించినట్లు తెలిపారు. మృతుని భార్య పరిక రఘునాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు. మృతునికి కుమారుడు సాకేత్, కుమార్తె స్వరూప వున్నారు.

### మీ సేవా ఆపరేటర్ల సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా ప్రవీణ్

కోదాడ టౌన్ అక్టోబర్ 16( ప్రజా జ్యోతి) మీ సేవా ఆపరేటర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా కోదాడ పట్టణానికి చెందిన ప్రవీణ్ మీ సేవ నిర్వాహకుడు కొదుమూరి ప్రవీణ్



ఎన్నికయ్యారు. బుధవారం హైదారాబాద్ లో జరిగిన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. ప్రవీణ్ గత 12 సంవత్సరాలుగా కోదాడ లో మీసేవ కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ మీ సేవ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మీసేవ ఆపరేటర్లు సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా ప్రవీణ్ ఎన్నిక కావడం పట్ల సూర్యాపేట జిల్లాకు చెందిన పలువురు మీ సేవ ఆపరేటర్లు తమ హర్షం వ్యక్తం చేశారు. ప్రవీణ్ కు అభినందనలు తెలిపారు.

## విధులలో చేరిన ఉపాధ్యాయులు

ఆలేరు అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి): ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల నియామకంలో ఆలేరు మండలంనకు కేటాయించిన ఉపాధ్యాయులు నిధులలో చేరారు. మండల ప్రైమరీ పాఠశాలలకు ఎస్జీటీలు ఆలేరుకు సి రమేష్, మందన పెల్లికి ఎం అఖిల, టంగుటూరుకు పి చైతన్య,





శర్బనాపురంకు ఎస్ అనూష విధులలో చేరారు. కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎంపికైన ఉపాధ్యాయులు ఎం రమేష్, జి రవళి, అఫ్రీన్, ఏం సంపత్, బి పారిజాత విధులలో చేరారు. ఈ సందర్భంగా స్కూలు ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్ వారికి స్వాగతం పలుకుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు ..

రాజపేట అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) పారుపల్లి గ్రామానికి చెందిన కడారు



బాలయ్య మనువడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు, వారి వెంట ముకుందా రెడ్డి, మోత్కుపల్లి ప్రవీణ్ కుమార్, జెల్ల బిక్షపతి గౌడ్, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, సీనియర్ జర్నలిస్టులు చీర మహిపాల్, యూసుఫ్ తదితరులున్నారు.

### సిగ్లిగార్ (సిక్కులు) సంక్షేమ సంఘం నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా సతీ అర్జున్ సింగ్,సూరజ్ సింగ్ లు

మిర్యాలగూడ, అక్టోబర్ 16,( ప్రజాజ్యోతి ): నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని టకా రోడ్డు సిక్కుల బజార్ లో గల గురుద్వారా సాహెబ్ (గుడి) లో బుధవారం నల్గొండ జిల్లా సిగ్లిగార్ (సిక్కులు) నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా సతీ అర్జున్ సింగ్ (మిర్యాలగూడ), ఉపాధ్యక్షుడిగా సతీ సంతు సింగ్ (చిట్యాల) , ప్రధాన కార్యదర్శి సతీ సూరజ్ సింగ్ (మిర్యాలగూడ), సహాయ కార్యదర్శి గా టాంక జస్రత్ సింగ్ (మిర్యాలగూడ),ప్రధాన కోశాధికారిగా బౌండ్ హజర్ సింగ్ (మిర్యాలగూడ) లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిక్కుల సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలాచేస్తామన్నారు.ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ మన్ సింగ్, జరావర సింగ్, హార్పల్ సింగ్, నానాక్ సింగ్ , సంగత్ సింగ్ ,రాం సింగ్, బార్పూర్ సింగ్, కార్తర్ సింగ్ సత్నం సింగ్, హుజూర్ సింగ్, సొరన్ సింగ్, జగ్జిత్ సింగ్ , కిషన్ సింగ్, మాటు సింగ్, గోవింద సింగ్, నానక్ సింగ్, సోనా సింగ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
గురువారం, 17 అక్టోబర్ 2024

## మైనారిటీ గురుకులపాఠశాల భవనం యజమానిపై కేసు నమోదు

తుంగతుర్తి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)
మండల కేంద్రంలో మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల భవనం యజమాని పాఠశాల గేటుకు మంగళవారం తాళం వేసినందుకు అతడిపై కేసు నమోదు చేసినట్లు తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మైనారిటీ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దసరా బంపర్ డ్రా లో కారు గెలవడం ఆనందంగా ఉంది.

### లక్కీ డ్రా విజేత అచ్యుత్ కుమార్ ఉష దంపతులు.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16(ప్రజాజ్యోతి): సీఎంఆర్ షాపింగ్ మాల్ వారి బిగ్గెస్ట్ పెస్టివ్ ధమాకాలో భాగంగా గత ఆదివారం సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా



తీసిన బంపర్ డ్రా లో కారు గెలుచుకోవడం ఆనందంగా ఉందని జిల్లా కేంద్రానికి చెందిన లక్కీ డ్రా కారు విజేతలు మామిళ్ళపెళ్ళి అచ్యుత్ కుమార్ ఉషా దంపతులు ఆనందం వ్యక్తం చేశారు.బుధవారం వారి నివాసంలో మాట్లాడుతూ తమ కూతురు ఆద్యాకు దసరా పండుగ సందర్భంగా కొత్త డ్రెస్ కొనేందుకు సూర్యాపేట సీఎంఆర్ షాపింగ్ మాల్ లో షాపింగ్ చేసినట్లు తెలిపారు.షాపింగ్ అనంతరం సీఎంఆర్ వారు ఇచ్చిన కూపన్ తీసుకొని తమ వివరాలను రాసి లక్కీ డ్రా బాక్సులో వేసినట్లు తెలిపారు. గత ఆదివారం తీసిన లక్కీ డ్రా లో తమకు ఇచ్చిన కూపన్ నెంబరు వచ్చినట్లు తెలిపారు.అనంతరం షాపింగ్ మాల్ వారు తమకు కారు వచ్చినట్లు సమాచారం ఇవ్వడంతో తమతో పాటు తమ కుటుంబ సభ్యులందరం సంతోషపడినట్లు తెలిపారు.లక్కీ డ్రా లో తమకు వచ్చిన కారు తమ కూతురు ఆద్య బర్త్ డే గిఫ్ట్ గా వచ్చినట్లు భావిస్తున్నట్లు తెలిపారు.తమకు ఈ దసరా ప్రత్యేక ఆనందాన్ని ఇచ్చిందన్నారు.

## ఎన్ఆర్ఐ రావిళ్ళ సాయి శ్రీ కి ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అభినందనలు

### సాఫ్ట్వేర్ రంగంలో రాణించి కోదాడకు మంచి పేరు తేవాలి

కోదాడ టౌన్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)
సాఫ్ట్వేర్ రంగంలో రాణించి కోదాడ పట్టణానికి మంచి పేరు





తేవాలని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు రావిళ్ళ కృష్ణారావు నివాసంలో ఆమె మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబుతో కలిసి రావిళ్ళ అభినందనలు సాయిశ్రీ కి అభినందనలు తెలుపుతూ మాట్లాడారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి గుర్తింపు పొందాలన్నారు. ఈ సందర్భంగా సాయి శ్రీ మాట్లాడుతూ దసరా సందర్భంగా అమెరికా నుండి జన్మభూమి కోదాడకు వచ్చినట్లు చెప్పారు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు అమెరికాలో కూడా ఘనంగా పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుంకరి నాగయ్య, వేమూరి విద్యాసాగర్ ,లైటింగ్ ప్రసాద్ తదితరులున్నారు.

## ట్రిబుల్ ఆర్ ఉత్తరభాగానికి 3జి నోటిఫికేషన్ జారీతో దక్షిణ భాగం ట్రిబుల్ ఆర్ భూ బాధితులు బెంబేలు

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 16, (ప్రజాజ్యోతి) : హైదరాబాద్ నగరం చుట్టూ నిర్మించబోయే మరో ప్రాంతీయ రింగ్ రోడ్డు (ఆర్ ఆర్ ఆర్) ఉత్తర భాగం భూసేకరణకు 3జీ నోటిఫికేషన్ దసరా పండగ రోజే ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విషయము తెలుసుకున్న దక్షిణ భాగం ట్రిపుల్ఆర్ రోడ్డు భూ బాధితులు



బెంబేలెత్తిపోతున్నారు. త్రీజీ నోటిఫికేషన్ జారీ చేయడంతో ఆ ప్రాంత రైతులు తీవ్ర ఆందోళనలకు గురి అవుతున్నారు. గత కొన్ని నెలలుగా అక్కడి రైతులు వివిధ రూపాలలో నిరసనలు తెలుపుతూనే ఉన్నారు. అయినా ప్రభుత్వం వేగంగా తమ రోడ్డు నిర్మాణానికి కావలసిన చర్యలను తీసుకుంటుండడంతో ఆ రైతులు దసరా పండుగను సైతం చేసుకోలేని పరిస్థితులకు లోనయ్యారనే చెప్పవచ్చు. ప్రసార మాధ్యమాల ద్వారా బంధువుల ద్వారా దక్షిణభాగం ట్రిబుల్ ఆర్ భూ బాధితులు సైతం తీవ్ర ఆందోళనలకు గురి అవుతున్నారు. 3జి నోటిఫికేషన్ ద్వారా రైతులకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. ఈ నెల 21 నుంచి 25 తేదీల వరకు చౌటుప్పల్ వలిగొండ మండలాల తహసిల్దార్ కార్యాలయాల వద్దకు రైతులు వెళ్లి తమ పూర్తి వివరాలను అందించాల్సి ఉంటుంది. ఈ విషయాలు తెలుసుకుంటున్న దక్షిణ భాగం ట్రిబుల్ ఆర్ రైతులు తమ భవిష్యత్తు ఏమిటనే ఆలోచనలో పడిపోయారు. ఎన్ని ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా తమ ప్రయత్నాలను ముమ్మరం చేయడంతో తాము సైతం ఇలాంటి ఇబ్బందులకే గురి కావాల్సి వస్తుందని ఆందోళనలు చెందుతున్నారు. దక్షిణభాగం త్రిపులార్ రోడ్డు మునుగోడు నియోజకవర్గం లోని చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, గట్టుపల్, మర్రిగూడ మండలాల మీదుగా వెళ్ళనున్నట్లుగా ఇటీవల జరిగిన సర్వేలను బట్టి తెలుస్తుంది. మొత్తం 189.20 కిలోమీటర్ల దూరం నిర్మించే దక్షిణ భాగం రోడ్డు కోసం ఐదు వేల ఎకరాల భూములను సేకరిస్తున్నట్లుగా తెలుస్తుంది. ఉత్తరభాగం రోడ్డు కంటే దక్షిణ భాగం రోడ్డు వెడల్పును పెంచినట్లుగా తెలుస్తుంది. కేవలం మునుగోడు నియోజకవర్గంలోనే 1000 ఎకరాల వరకు భూ సేకరణ చేయనున్నట్లుగా తెలుస్తుంది. ఈ భూ సేకరణ లో వందల మంది రైతులు తమ భూములను కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భూ నిర్వాసితుల కోసం ఎక్కువ డబ్బులు చెల్లించడానికి వీలుగా ప్రభుత్వం మార్కెట్ విలువను పెంచనున్నట్లుగా ప్రకటించింది. అందుకు అనుగుణంగా అధికారులు పూర్తి సమాచారాన్ని సేకరించి, మార్కెట్ రేటు విలువలను ప్రభుత్వానికి అందజేసినట్లుగా తెలుస్తుంది. కానీ ప్రభుత్వం సవరించిన మార్కెట్ రేట్లు ఇంతవరకు ప్రకటించకపోవడం వల్ల రైతులు మరింత ఆందోళనలో చెందుతున్నారు. పాత ధరల ప్రకారం తాము తీవ్రంగా నష్టపోనున్నట్లుగా రైతులు ప్రకటిస్తున్నారు. ఇటీవల సిపిఐ, సిపిఎం నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి నష్టపోతున్న రైతులకు మార్కెట్ రేట్ ప్రకారం డబ్బులు పరిహారంగా చెల్లించాలని సూచించారు. దీనితో ప్రభుత్వం కొంతమేర నష్టపరిహారం పెంచే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తుంది.

**ప్రభుత్వం మార్కెట్ రేటు ప్రకారం పరిహారం ఇవ్వాలి**
**పుట్టపాక రైతు యాదయ్య**



ట్రిపులార్ రోడ్డు కోసం ప్రభుత్వం సేకరించే భూములు కోల్పోయే రైతులకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలని కొందరు రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. తమ తరతరాలుగా వస్తున్న భూములను భవిష్యత్తు తరాల కోసం అందించే ఈ ఆస్తులను ప్రభుత్వం రోడ్డు కోసం తీసుకోవడంతో అనేకమంది రైతులు దిక్కుతోచని స్థితికి చేరుకున్నామని భయాందోళనలు చెందుతున్నారు. ఎన్నో ఆశలతో భూములపై మక్కువతో తాము భూములను కాపాడుకుంటూ వస్తున్నామని పుట్టపాక గ్రామానికి చెందిన మంగలి యాదయ్య అనే రైతు వివరిస్తున్నారు. ప్రస్తుతం ఈ భూములకు 50 లక్షలకు ఎకరం చొప్పున విలువ ఉన్నదన్నారు. ప్రస్తుతం సర్వే చేసిన ప్రకారం తనకున్న 11 ఎకరాల భూమి పూర్తిగా రోడ్డుకు పోతుందని తెలిపారు. తనకు నలుగురు పిల్లలు ఉన్నారని వారికి ఈ భూమి ఒక ధైర్యంగా ఉండేదని ఇప్పుడు ఆ ధైర్యాన్ని కోల్పోయే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మా అన్నదమ్ముల భూములన్ని కూడా ఇటీవల చేసిన సర్వే ప్రకారం పూర్తిగా నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వం ఎలాంటి పథకాలు ఇవ్వకున్నా సరేనని భూములు మాత్రం తీసుకోవద్దని డిమాండ్ చేశారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి.

కోదాడ టౌన్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)
క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని టీపీసీసీ డెలికేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయిమ్ లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో మహేంద్ర యూత్ అధ్యక్షులు లాజర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ నియోజకవర్గ స్థాయి బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేసి మాట్లాడారు.నేటి యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని క్రీడల్లో రాణించాలన్నారు.ఓటమి విజయానికి నాంది అని క్రీడాకారులు గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో ప్రథమ బహుమతి కోదాడకు చెందిన మహేంద్ర యూత్ అండ్ టీం, ద్వితీయ బహుమతి లగాన్ అండ్ టీం, తృతీయ బహుమతి పోలీస్ టీం, నాలుగవ బహుమతి క్యాంప్ టీం లు గెలుపొందాయి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, మహేంద్ర యూత్ అధ్యక్షులు లాజర్, పంది తిరపయ్య, కర్ల సుందర్ బాబు, నాగరాజు,షేక్ మస్తాన్, షేక్ అలీమ్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా మారిన దోరకుంట సర్వీస్ రోడ్డు

### భారీ వర్షాలకు కొట్టుకపోయిన రహదారి

కోదాడ రూరల్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి )
వరదలకు దెబ్బతినడంతో ప్రమాదకరంగా మారింది. గత 50 రోజుల క్రితం వచ్చిన వరదలకు 65 నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న సర్వీస్ రోడ్డు కొంతమేర కొట్టుక పోవడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ద్వారకుంట చెరువు అలుగు నీరు పోవడానికి 65 నెంబర్ జాతీయ రహదారి క్రింద నుండి వాగు ప్రవహిస్తుంది. దీంతో గతంలో వచ్చిన వరదల కారణంగా సర్వీసు రోడ్డు కొంతమేర కొట్టుకుపోయింది.ముఖ్యంగా గ్రామస్తులు కోదాడ నుండి గ్రామంలోకి రావడానికి ఇదే ప్రధాన మార్గం కావడంతో రహదారిపై రద్దీ ఎక్కువగానే ఉంటుంది. అంతేకాకుండా పశువుల కాపర్లు పశువులను మేపడానికి పోలాలకు వెళుతూ ఉంటారు.
ఆదమరిస్తే ఇంతే సంగతి అని గ్రామస్తులు వాపోతున్నారు. వరదలు వచ్చి 50 రోజులు పైగా గడుస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. రోడ్డు కొంతమేరకు కొట్టుక పోయినా అక్కడ ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయలేదని పలువురు వాపోతున్నారు. కొత్తవారు గ్రామంలోకి వాహనాలతో అతివేగంగా వస్తే ప్రమాదానికి కచ్చితంగా గురవుతారని తెలుపుతున్నారు. రాత్రి వేళల్లో కరెంటు పోయినప్పుడు ఈ రహదారి గుండా పోతే పరిస్థితి ఏంటి అని కచ్చితంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అని గ్రామ-స్తులు తెలుపుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రహదారిని పునరుద్ధరించాలి అని కోరుతున్నారు.



## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

కోదాడ టౌన్ అక్టోబర్ 16( ప్రజా జ్యోతి):
పశువుల్లో క్రమక్రమంగా వ్యాపించే వ్యాధి గాలికుంటు వ్యాధి అని కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా.పీ పెంటయ్య అన్నారు. జాతీయ పశు వ్యాధుల నివారణలో భాగంగా



ప్రాంతీయ పశు వైద్యశాలలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు ఉచిత టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి సోకితే పశువుల పాడి తగ్గుతుందని, టీకాలు వేయించాలని అన్నారు. నవంబర్ 14 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని, టీకాలపై అపోహలు వద్దని అన్నారు. వైద్యశాల సిబ్బంది ప్రశాంత్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మార్కెట్ యార్డ్ కు సెలవు

తిరుమలగిరి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) :
తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కు నేడు సెలవు ప్రకటించడం జరిగిందని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త రైతు సోదరులకు వ్యాపారస్తులకు గుమస్తాలకు దడ్వాయిలకు కార్మికులకు తెలియజేయునది ఏమనగా వాతావరణం తుఫాన్ హెచ్చరిక సందర్భంగా మరియు ఈరోజు మార్కెట్ యార్డుకు అత్యధికంగా ధాన్యం వచ్చినందున ధాన్యం ఎగుమతుల దృష్ట్యా వ్యాపారస్తుల కోరిక మేరకు నేడు అనగా గురువారం రోజున మార్కెట్ యార్డ్ కు సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు ఒకవేళ సరుకులు తెచ్చినచో అట్టి రైతుకు సరుకులకు కమిషన్ దారుడే బాధ్యత వహించవలసి ఉంటుందని కావున గమనించగలరన్నారు

## తాటి వనంలో గీత కార్మికులకు ట్రైనింగ్ : సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు

గరిడేపల్లి అక్టోబర్ 16(ప్రజా జ్యోతి):
తాటి వనంలో గీత కార్మికులకు ట్రైనింగ్ నిర్వహించినట్లు కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డి గూడెం గ్రామ తాటివనంలో 45 మంది గీత కార్మికులకు ట్రైనర్స్ జేరిపోతుల కృష్ణ, నోముల వెంకన్న,ఆకుల రమేష్,పలస మధు,పెంటగాని హరీష్ తో ట్రైనింగ్ ఇస్తున్నామన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షణ కవచం కిట్లను ప్రవేశపెట్టిందన్నారు. ఈ రక్షణ కిట్టు ఉపయోగించకుండా తాటి చెట్టు ఎక్కి కిందపడితే ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ఇవ్వదని అందుకని రక్షణ కిట్టు ప్రతి గీత కార్మికుడు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై గండమల్ల వెన్నెల,సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు మండవ సైదులు,బొల్లెపల్లి శ్రీనివాస్,వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు మరియు ఎస్ నాగయ్య,మండవ లక్ష్మీ ప్రసన్న,బీసీ వెల్ఫేర్ ఆఫీసర్లు సైదులు తదితరులు పాల్గొన్నారు.



# మానవాళి మనుగడకు మార్క్సిజమే మార్గం

తిరుమలగిరి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) :
ప్రపంచ మానవాళి మనుగడకు మార్క్సిజం తప్పా మరో సిద్ధాంతం లేదని దోపిడీ రాజ్యం అంతం అయి కష్ట జీవుల రాజ్యం రావాలని సమసమాజం కోసం ప్రతి కమ్యునిస్టు కార్యకర్త పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపు ఇచ్చారు బుధ వారం నాడు జరిగిన తిరుమలగిరి మండలం తొండ గ్రామ సిపిఎం శాఖ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నూటికి తొంభై మంది కష్ట జీవుల శ్రమ ను కొద్ది మంది కార్పోరేట్ గుత్తా పెట్టుబడి దారులు దోచుకుంటున్నారనిప్రకృతి వనరులను జాతి సంపద ను ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా కార్పోరేట్ శక్తుల కు మోడీ ప్రభుత్వం కట్టబెట్టుతుందని విమర్శించారు. ప్రభుత్వాలు నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయడం లో ఘోరంగా వైఫల్యం చెందయాని, ధరల ను తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని, రైతు రుణమాఫీ రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాసభ ప్రారంభానికి ముందు పురుగుజ్జ వెంకటయ్య జెండా ఆవిష్కరణ చేయగా సభకు పోరేల్ల సోమయ్య అధ్యక్షత వహించగా మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, గ్రామ శాఖ సభ్యులు నాగులగాని వెంకన్న,చిత్తలూరి బిక్షం తిపిరాల సోమయ్య,బండారి సోమయ్య, వేల్పుల ఉప్పలయ్య,ఓడపల్లి సోమయ్య తదితరులు పాల్గొన్నారు అనంతరం పోతరాజు వెంకటయ్య శాఖ కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు



# స్టడీ సర్కిల్ గ్రంధాలయ సంస్థలకు మంత్రి దాతృత్వం

### -పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న వారికీ చేయూత
### -ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించిన మంత్రి కోమటిరెడ్డి

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ
విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు,



సినిమటోగ్రఫీ శాఖామంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా గ్రంధాలయ సంస్థ, జిల్లా పరిషత్ స్టడీ సర్కిల్ లో చదువుకుంటూ కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థుల కోరిక మేరకు ప్రముఖ స్వచ్ఛంద సంస్థ కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రూ. 1.65 లక్షల విలువగల పుస్తకాలని బుధవారం నల్గొండలో తన క్యాంపు కార్యాలయ ఆవరణంలో జెడ్పి స్టడీ సర్కిల్ , గ్రంధాలయ సంస్థకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకొని కన్న తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాల, కళాశాలలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధపడే విద్యార్థులకు ఉపయోగపడే విధంగా తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా జెడ్పి సీఈఓ నంద్యాల ప్రేమ్ కరణ్ కుమార్ రెడ్డి, స్థానిక గ్రంధాలయ లైబ్రేరియన్ బాలెమ్మలకు మంత్రి సూచించారు. ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పోటీ పరీక్షలకు ఉపయోగపడే విలువైన పుస్థకాలను అందచేసిన మంత్రికి జెడ్పి సీఈఓ, గ్రంధాలయ లైబ్రేరియన్ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సీఈఓ ఎం.వి గోనా రెడ్డి,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మాజీ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,కొలనుపాక రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సయ్యద్ సబిహుద్దీన్ ఫరీద్ అంత్యక్రియలో పాల్గొన్న మాజీ మంత్రులు

### కుటుంబ సభ్యులను పార్మర్షించిన జగదీశ్ రెడ్డి, మహమ్మద్ అలీ

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ
హైదరాబాద్ హాస్పిటల్ లో అనారోగ్యం తో మరణించిన సయ్యద్ సబిహుద్దీన్ ఫరీద్ (ఫరీదోద్దీన్) పార్ధివ దేహానికి జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్ ఖబరస్థాన్ లో బుధవారం జరిగిన అంత్యక్రియలలో మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి,మహమ్మద్ అలీ, జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, నకరేకల్ మాజీ ఏమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్య నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ ఫరిదొద్దీన్ గారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం లో చురుకైనా పాత్ర పోషించి బి ఆర్ ఎస్ పార్టీ అభివృద్ధికి నిజాయితీ గా, నిస్వార్థంగా పనిచేసిన నాయకుడని, ముస్లిం మైనారిటీ ల సంక్షేమం కొరకు కృషిచేసిన వ్యక్తి అని కొనియాడారు. వారి మరణం తమకు తీవ్ర ఆవేదన కలిగించిందని. వారి ఆత్మకు శాంతి కలగాలని తమ సంతాపన్ని తెలియ చేసారు.
రాష్ట్ర కార్యదర్శులు చాడా కిషన్ రెడ్డి,నిరంజన్ వలి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రెగట్టే మల్లికార్జున రెడ్డి,నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,సింగం రాంమోహన్, జమాల్ ఖాద్రి,సయ్యద్ జాఫర్,తో పాటు పలువురు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ శిబిరం

తుర్కపల్లి మండలం, అక్టోబర్ 16(ప్రజా జ్యోతి )
తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ డబ్ల్యు ఎస్ డిఈఈ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజులపాటు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా బుధవారం హ్యాండ్ బోర్ రిపేర్ గురించి శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు,ఏఈఈ లు అనంత్ రెడ్డి ,గణేష్, ప్రజ్ఞ, టి ఓ టి ట్రైనర్స్ రాంప్రసాద్, లక్ష్మీపతి, మిషన్ భగీరథ హెల్పర్స్ కనక శ్రీనివాస్, కొంతం నర్సింలు, సొన్నాయిల సత్తయ్య, చిలుక అంజయ్య, మండలంలోని అన్ని గ్రామాల మంచినీటి సహాయకులు పాల్గొన్నారు



## ఐఎన్టీయూసీకి ఇద్దరు మండలాధ్యక్షులు

సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 16, (ప్రజాజ్యోతి) సంస్థాన్ నారాయణపురం మండలం ఐ ఎన్ టి సి అధ్యక్షులుగా బుధవారం ఇద్దరు వ్యక్తులు వేరువేరుగా నియమితులయ్యారు. మండల కేంద్రానికి చెందిన చెక్క నరసింహ ను



చౌటుప్పల్ లోని రాజీవ్ స్మారక భవనంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బోయ రామచందర్, మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు ఎస్ కే బడే సబ్ లు నియమించారు. చిమిర్యాల గ్రామానికి చెందిన దవుల గణేష్ ను హైదరాబాదులో ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డిలు నియమించారు. చెక్క నరసింహా ను ఐ ఎన్ టి సి మండల అధ్యక్షునిగా నియమించడం తో మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు, నాయకులు బైక్ అని నరేందర్, మాజీ వార్డు సభ్యుడు బోయిన నరసింహ, ఐ ఎన్ టి సి గ్రామ శాఖ అధ్యక్షుడు చెక్క విజయ్, చింతల లింగస్వామి, అబ్బనగోని వంశీ, చెక్క కిరణ్ కుమార్, నూతి నరసింహ, ఏనుగు శివ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో పటాకులు కాల్చి సంబరాలు జరిపారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ కు ఘన సన్మానం

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ

ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో ప్రభుత్వ




జూనియర్ లెక్చరర్ల సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వేణుగోపాల్ ను బుధవారం జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జి జే ఎల్ ఏ జిల్లా అధ్యక్షుడు హేమ్లానాయక్,డి ఐ ఇ ఓ దస్రు నాయక్,ప్రిన్సిపాల్ లు రాకెండ్ కుమార్, సుధారాణి,ట్రేజరర్ ధనమ్మ, పద్మ ,నుస్రత్ జహాన్ బేగం,కోటేశ్వర రాజు,లింగారెడ్డి,షీబ, విక్రంబాబు, జ్యోతి, శోభారాణి, సోమశేఖర్ ,లింగం తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులు విధుల్లో చేరిక

తుర్కపల్లి మండలం, అక్టోబర్ 16(ప్రజా జ్యోతి )

డీఎస్సీ 2024 ద్వారా ప్రభుత్వం ఇటీవల చేపట్టిన నియామక ప్రక్రియలో భాగంగా ఉపాధ్యాయులుగా నియమించబడ్డ 13 మంది ఉపాధ్యాయులు బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ మాలతి విధుల్లో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానోపాధ్యాయులు మంజూష రాణి, స్వరూపారాణి, బాలమణి, సత్యం, సుజాత, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఇటికెల మల్లేశం, బిక్షమయ్య, అశోక్, మహేష్, శ్రీశైలం, విష్ణు, సంపత్ రెడ్డి, మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు



## డ్రగ్స్ గంజాయి కి యువత బానిసలు కావద్దు.. సి ఐ రఘువీర్ రెడ్డి

తిరుమలగిరి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) :

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు నాగారం సి ఐ రఘువీర్ రెడ్డి , ఎస్ ఐ సురేష్ మండల కేంద్రంలోని వడ్డెర కాలని లో మూఢనమ్మకాలపైన సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా



నాగారం సిఐరఘువీర్ రెడ్డి మాట్లాడుతూ మూఢనమ్మకాలపై,రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏ టి ఏం ఓ టి పి వివరాలు, లి ఇతరులకు తెలపవద్దన్నారు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దులిసైబర్ మోసాలపైలి 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డి యులుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు



వ్యసనాల బారిన పడొద్దు అన్నారు . ఎస్ ఐ సురేష్ మాట్లాడుతూ గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో నికోలస్, కానిస్టేబుల్ హరిబాబు కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, తో పాటు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డ్రగ్స్,గంజాయికి అలవాటు పడి యువత జీవితాలను బలి చేసుకోవద్దు.

### మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలి: ఎస్సై జి. అజయ్ కుమార్.

నడిగూడెం, అక్టోబర్ 16 ,ప్రజా జ్యోతి:

డ్రగ్స్ గంజాయి తదితర మత్తుపదార్థలకు యువత అలవాటు పడి తమ జీవితాలను బలి చేసుకోవద్దని నడి గూడెం ఎస్ఐ జి అజయ్ కుమార్ అన్నారు.

జిల్లాఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ నిర్మూలనపై త్రిపురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామి కావాలని కోరారు. విద్యార్థులందరూ కూడా డ్రగ్స్, గంజాయి తదితర ఆరోగ్యానికి హానికరమైన పదార్థాల గురించి తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని కోరారు. చదువుకున్న విద్యార్థులు అందరూ తాము డ్రగ్స్ కు దూరంగా ఉండటమే కాకుండా సమాజంలోని తమ కుటుంబంలోని మిగతా వారందరిని, స్నేహితులను కూడా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.ప్రతి కళాశాలలో, హై స్కూల్ లో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, కానిస్టేబుల్ వీరబాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు వెంటనే చేయాలి

### – సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు



కొండమడుగు నరసింహ అన్నారు. మంగళవారం రోజున పోచంపల్లి మండల సీపీఎం కార్యదర్శి వర్గ సమావేశం కామ్రేడ్ ప్రసాదం విష్ణు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఇప్పటికే రైతులు వరి ధాన్యాన్ని తీసుకువచ్చి మార్కెట్ యార్డులో పోసారు. వర్షాలు వస్తుండడంతో రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన వరి ధాన్యం మార్కెట్ యార్డులో తడిసి రైతు నష్టపోయే అవకాశం ఉందన్నారు. గతంలోనే వర్షాలు పడి ధాన్యం తడవడంతో రైతులు ఆ ధాన్యాన్ని అమ్మడం కోసం అనేక ఇబ్బందులు పడి ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకనే ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు తక్షణమే ప్రారంభించి కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి మంచాల మధు పాల్గొన్నారు.

## బిల్డర్లను బెదిరించేందుకు హైడ్రా?: కెటిఆర్

హైదరాబాద్,అక్టోబర్16( : బిల్డర్లు, వ్యాపారవేత్తలను భయపెట్టేందుకు హైడ్రాను తీసుకొచ్చారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెండ్ కెటిఆర్ ఆరోపించారు. మూసీ పేరుతో జరుగుతున్న దోపిడీని ప్రజల్లోకి తీసుకెళ్తాం. మురుగునీటి శుద్ధి కేంద్రాలను వందశాతం మేమే పూర్తిచేశామని కేటీఆర్ తెలిపారు. కూకట్‌పల్లిలో 1980లో కాంగ్రెస్ ప్రభుత్వమే 20 వేల మందికి పట్టాలు ఇచ్చిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అవే ఇళ్లను ఇప్పుడు ఆక్రమణలని అంటున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలకు అండగా ఉంటామని.. రక్షణ కవచంలా నిలుస్తామన్నారు. రేవంత్‌రెడ్డి పంపే బుల్డోజర్లకు తాము అడ్డంగా నిలబడతామని చెప్పారు. హైదరాబాద్‌లో ఎస్టీపీలు(మురుగు నీటి శుద్ధి కేంద్రాలు), ఎస్ఎన్‌డీపీ పనులను పరిశీలిస్తామని పేర్కొన్నారు. బస్తీల్లోకి వెళ్లి భరోసా కల్పిస్తాం.. లీగల్ సెల్ ద్వారా అండగా ఉంటాం. హైడ్రా వసూళ్లతోనే నాంపల్లిలో కాంగ్రెస్, మజ్లిస్ నేతల గొడవ జరిగింది. రాడార్ స్టేషన్‌తో స్థానికులకు ఒక్క ఉద్యోగం కూడా రాదు. పర్యావరణానికి నష్టం కలిగించే ప్రాజెక్టుకు అనుమతి ఎలా ఇస్తారు? మూసీ సుందరీకరణకు రూ.లక్షా 50 వేల కోట్లు ఎలా తెస్తారు? ప్రభుత్వ అనాలోచిత విధానాలతోనే పేదలకు ఇబ్బందులు. సరైన ప్రణాళిక లేకుండా ఇష్టం వచ్చినట్లు ముందుకెళ్తున్నారు. మూసీ విషయంలో రోజుకోమాట మాట్లాడుతున్నారు. దీని పరిధిలోని పేదల ఇళ్లు కూలుస్తామని అంటున్నారు.



## నూతనకల్ జడ్పీహెచ్ఎస్ నూతన పిడి గా నాగేందర్.

నూతనకల్ అక్టోబర్ 15(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల నూతన ఫిజికల్ డైరెక్టర్(స్కూల్ అసిస్టెంట్)గా చెరుకు నాగేందర్ జాయిన్ అయ్యారు.ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సి ఫలితాల్లో ఫిజికల్ డైరెక్టర్ విభాగంలో



టాపర్ గా నిలిచిన ఆయన బుదవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ బి.రాములు ఆధ్వర్యంలో ఆయన జాయిన్ అయ్యారు.జిల్లాలో ఉన్న ఏకైక పోస్టును సాధించుకున్న నాగేందర్ ని ఈ సందర్భంగా పలు ఉపాద్యాయ సంఘాల నాయకులతో పాటు ఉపాధ్యాయిని,ఉపాద్యాయులు, అభినందించి,నూతనకల్ పాఠశాలకు వచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమలో టీపిటియు మండల అధ్యక్షులు బత్తుల ఉపేందర్,వివిధ సంఘాల నాయకులు ఇరుగు సోమయ్య,లింగారెడ్డి, సోంబాబు,శ్రీనివాస్,ఇరుగు యాదగిరి,అబ్రహాం, నాగయ్య, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు టీకాలు ప్రారంభం.

నడిగూడెం, అక్టోబర్ 16, ప్రజా జ్యోతి:
మండల వ్యాప్తంగా పశువులకు గొర్రెలకు ఉచిత గాలికుంటు టీకాలు వేస్తున్నట్లు వైటర్నరీ వైద్యాధికారి డాక్టర్ అఖిల తెలియజేశారు. మండల పరిధిలోని బృందావన పురం గ్రామంలో నిర్వహించిన ఉచిత గాలికుంటు



టీకాల కార్యక్రమంలో 544 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు.ఈ గాలికుంటు టీకాల కార్యక్రమం అక్టోబర్ 16 నుండి అక్టోబర్ 19 వరకు బృందావనపురం తెల్లబెల్లి, వల్లపురం, అక్టోబర్ 20 నుండి 25 వరకు వేణుగోపాలపురం, సిరిపురం ,తెల్లబెల్లి, అక్టోబర్ 25 నుండి 29 వరకు నడిగూడెం నారాయణపురం, రత్నవరం అక్టోబర్ 30 నుండి నవంబర్ 4 వరకు రామాపురం రామచంద్రపురం రత్నపురం నవంబర్ 5 నుండి 9 వరకు చాకిరాల, ఈకే పేట, కరివిరాల,నవంబర్ 10 నుండి 14 వరకు శ్రీరంగాపురం, కేశపురం, ఈకే పేట గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాలలో పశువులకు గొర్రెలకు ఉచితంగా గాలికుంటు టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం రవి కుమార్, వైద్య సిబ్బంది కరుణాకర్ రెడ్డి, రాహుల్, వెంకటరమణ, శ్రీను, గోపాల మిత్రులు రైతులు పాల్గొన్నారు..

## గ్రామీణ రోడ్లకు నిధులు మంజూరు చేసిన మంత్రి ఉత్తం దంపతులకు హర్షం తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

నడిగూడెం, అక్టోబర్ 16, ప్రజా జ్యోతి:
మండలంలోని సిరిపురం నుండి కేశవపురం గ్రామానికి రెండు కిలోమీటర్ల మేర అంతర్గత రహదారుల నిర్మాణానికి రెండు కోట్లు నారాయణపురం నుండి కాగిత రామచంద్రపురం వరకు 3.40 కిలోమీటర్ల మేరకు మూడు కోట్ల 20 లక్షలు అంతర్గత రహదాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి బుధవారం జీవో విడుదల చేయటం పట్ల మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం లను అభివృద్ధి చేస్తూ తనదైన మార్కును చూపిస్తున్న ఉత్తం దంపతులు తనదైన ముద్ర వేస్తున్నారని రోడ్లకు నిధుల విడుదల పట్ల ఆయా గ్రామాల ప్రజల కు వాహనదారులు ఇబ్బంది తొలగనన్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఉత్తమ్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...



## పట్టపగలు వ్యక్తి పై కత్తులతో దాడి చేసిన గుర్తు తెలియని దుండగులు

ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి
భూ తగాదాల నేపథ్యంలో దాడి చేసినట్లు అనుమానం
ఘటనా స్థలాన్ని పరిశీలించిన మిర్యాలగూడ డి.ఎస్.పి,సీఐలు

మిర్యాలగూడ, అక్టోబర్ 16,( ప్రజాజ్యోతి ): మడుగుల పల్లి మండలం నారాయణ పురానికి చెందిన కాకునూరి కొండయ్య గౌడ్ (63)పై గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన జరిగింది. స్థానికులు తెలిపిన





వివరాల ప్రకారం మృతుడు కొండయ్య ఇంట్లో ఉండగా ఆటోలో వచ్చిన గుర్తుతెలియని దుండగులు కొందరు అతన్ని బయటకు గుంజుకొని వచ్చి వెంట తెచ్చిన కత్తులతో విచక్షణా రహితంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడన్నారు. చనిపోయినట్లు భావించి దుండగులు పారిపోతుండగా కుటుంబ సభ్యులు, స్థానికులు గమనించి ఆటో డ్రైవర్ సహా మరో వ్యక్తిని పట్టుకున్నట్లు తెలిపారు.వారిని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించినట్లుగా సమాచారం. దాడి సంఘటనని గమనించిన కుటుంబ సభ్యులు గాయలపాలైన కొండయ్యను హుటాహుటిన నల్లగొండ ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. ఘటన స్థలాన్ని మిర్యాలగూడ డిఎస్పీ కే. రాజశేఖర్ రాజు, రూరల్ సీఐ కె.వీరబాబు,మాడుగుల పల్లి ఎస్ఐ ఎస్. కృష్ణయ్యలు సందర్శించి సంఘటన వివరాలను,ఆధారాలను సేకరించారు. భూ తగాదాల నేపథ్యంలో హత్య జరిగినట్లుగా స్థానికులు పేర్కొంటున్నారు. సంఘటనపై ఫిర్యాదు అందలేదని, ఫిర్యాదు వచ్చిన తర్వాత దర్యాప్తు చేపట్టనున్నట్లు ఎస్సై ఎస్ కృష్ణయ్య తెలిపారు.

## మంత్రికి హాలం బహుకరించిన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు

హాలియా,అక్టోబర్16(ప్రజా జ్యోతి) : హాలియావ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి బుధవారం హాలియా పట్టణానికి విచ్చేసిన ముఖ్య అతిదులు



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్ చిరు జ్ఞాపికగా నాగలిని బహుకరించారు.జిల్లా యువజన కాంగ్రెస్ బలోపేతం కోసం నేటి యువతలో కొత్త స్ఫూర్తిని నింపుతూ తనదైన శైలిలో దూసుకెళ్తూ క్షేత్రస్థాయిలో పనిచేస్తూ యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేస్తున్న రాజా రమేష్ యాదవ్ ను మంత్రులు అభినందించారు.

## బిసి కులగణనను స్వాగతిస్తున్నాం

హైదరాబాద్,అక్టోబర్16( : బీసీ కులగణన పారదర్శకంగా జరిపి, దీని ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం కోరారు. నాంపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కులగణనను తాము స్వాగతిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే ఎక్కడ పోయిందో తెలియదన్నారు. ప్రజల మధ్య సమగ్ర కుటుంబ సర్వే పెట్టలేదు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభించిన పథకాలు, ప్రాజెక్టులను ఇప్పుడు విమర్శిస్తోంది.. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల హాస్టల్ ల అద్దెలు చెల్లించడంలో కాస్త జాప్యం అయింది. ఆరోగ్య శ్రీ, స్టూడెంట్స్ ఫీజుల బకాయిలు , ఉద్యోగుల డీఏలు గత ప్రభుత్వం నుంచే పెండింగ్‌లో ఉన్నాయి. మూసీ ప్రక్షాళన అద్భుతమైన కార్యక్రమం.ఆర్ఓఆర్ బిల్లుపైన అధ్యయనం చేస్తున్నం. నదులు, చెరువుల పునరుద్ధరణ వల్ల కలిగే ప్రయోజనాలు అందరికీ దక్కాలి. పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తున్నం. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటాం అని కోదండరాం అన్నారు.

## మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ.

మునగాల అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):-
మునగాల మండలం మాధవరం గ్రామంలోని చెరువులో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన చేప పిల్లలను మాధవరం చెరువులో వదిలారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్య సహకార సంఘాల



సమైక్య చైర్మన్ బైరవైన శ్రీను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య సహకార సంఘాల సమైక్య కమిటీల అభివృద్ధికి తోడ్పడుతుందని, ఇందులో భాగంగానే ఈరోజు మాధవరం గ్రామ చెరువుకు చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి నాగుల్ నాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, పంచాయితీ కార్యదర్శి అక్షిత, మరియు మాధవరం మత్స్యశాఖ సహకార సంఘాల సమైక్య చైర్మన్ నాగయ్య, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విధులలో చేరిన నూతన ఉపాధ్యాయులు

ఆత్మకూరు ఎం అక్టోబర్ 16(ప్రజా జ్యోతి)
ఆత్మకూర్ ఎం మండలంలో నూతన డీఎస్సీ -2024 ద్వార ఎంపిక కాబడిన



నూతన 21 మంది ఉపాధ్యాయులు బుధవారం రోజున విధులలో చేరటం జరిగినదని. మండల విద్యాధికారి మహాదేవ రెడ్డి ప్రకటన లో తెలిపారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన:ఎమ్మెల్యే బాలునాయక్

చింతపల్లి అక్టోబర్ 16(ప్రజాజ్యోతి) చింతపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ బుధవారం ప్రారంభించారు. మాల్ మార్కెట్ పరిధిలో ఉన్న ఆరు కాటన్ మిల్లులల్లో పత్తి కొనుగోలు చేస్తున్నట్లు రైతులు గమనించాలని గుర్తు చేశారు. రైతులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గిట్టబాటు ధర మొదటి రకం రూ.7521 రెండవ రకం రూ.7471 కల్పిస్తూ ఈ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిందన్నారు.అయితే పత్తి రకాన్ని బట్టి ధర ఉంటుందని కచ్చితంగా తేమ శాతం 12% కు మించకుండా రైతులు చూడాలన్నారు. అనంతరం మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం సంజీవరెడ్డి అలివేలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. పత్తి కొనుగోలు విషయంలో అధికారులు రైతులను ఇబ్బంది పెట్టకుండా పత్తి కొనుగోలు చేయాలన్నారు.ప్రభుత్వ నిబంధనలు రైతులు పాటిస్తూ అధికారులకు సంహరించాలాని కోరారు.పత్తి రకాన్ని బట్టి ప్రభుత్వ మద్దత్తు ధర ఉంటుందని రైతులు గమనించలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి ఎస్. వేణుకుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం సంజీవరెడ్డి అలివేలు, వైయస్ చైర్మన్ నక్క శ్రీను, చింతపల్లి మండలం అధ్యక్షుడు అంగరేకులు నాగభూషణం, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## మత సామరస్యానికి ప్రతీక.. దుర్గా మాత లడ్డూ దక్కించుకున్న ముస్లిం

గరిడేపల్లి అక్టోబర్ 16(ప్రజా జ్యోతి): తెలంగాణలో దుర్గామాత ఉత్సవాలు మరోసారి మత సామరస్యాన్ని చాటి చెప్పాయి. పలు చోట్ల ముస్లింలు ఉత్సవాల్లో పాల్గొనటమే కాదు దుర్గామాత లడ్డూను సైతం సొంతం చేసుకున్నారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి దుర్గ మాత రామాలయం కమిటీ ఆధ్వర్యంలో 99 రూపాయల లక్కీ డ్రా లో దుర్గమాత లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్న హుజూర్ నగర్ పట్టణానికి చెందిన రిజ్వాన్.హిందూ ముస్లింలు అన్నదమ్ముల్లా కలిసే ఉంటారని బలంగా చాటి చెప్పారు.చాలా ప్రాంతాల్లో ప్రతి ఏడాది ముస్లింలో దుర్గామాత ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.ఈ ఏడాది కూడా తొమ్మిది రోజులు పాటు హిందువులతో సమానంగా ముస్లింలు కూడా దుర్గమ్మ పూజలు నిర్వహించారు.సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొన్నారు.హిందూ ముస్లింలు అన్నదమ్ముల్లా కలిసుంటారని నిరూపించారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత రామాలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు.



## మళ్లీ నాగార్జునసాగర్ జలాశయానికి భారీ వరద..

### – 8 గేట్ల ఎత్తివేత..!

నిడమనూరు ,అక్టోబర్ 16(ప్రజాజ్యోతి): నాగార్జునసాగర్ జలాశయానికి ఎగువ శ్రీశైలం నుండి వస్తున్న వరద నీరు పెరుగుతూ ఉండటంతో



బుధవారం మధ్యాహ్నానికి 8 గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి దిగునకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం నుండి నాగార్జునసాగర్ కు1,08,782 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుకుంటుండగా వచ్చింది . వచ్చిన వరద వచ్చినట్లుగా సాగర్ జలాశయం నుండి బయటకు విడుదల చేస్తున్నారు.

–నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ...

–8 గేట్లు ఐదు అడుగుల మేర పైకి ఎత్తి 64,800క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్న అధికారులు ఇన్ ఫ్లో : 108782 క్యూసెక్కులు,ఔట్ ఫ్లో : 108782 క్యూసెక్కులు,ప్రస్తుత నీటి మట్టం : 590.00 అడుగులు...

పూర్తి స్థాయి నీటి మట్టం : 590.00 అడుగులు.

ప్రస్తుతం ప్రాజెక్టు లో నీటి నిల్వ : 312.0450 టీఎంసీలు

ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం : 312.0450

# దారి తప్పిన పాలనను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కృషి

### డిసెంబర్ 9 లోగా రుణమాఫీ పూర్తి చేస్తాం
### సాగర్ నియోజకవర్గానికి అధిక మొత్తంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకి హామీ
### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హాలియా,అక్టోబర్16(ప్రజా జ్యోతి) : దశాబ్ద కాలంగా గత బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్రాన్ని పరిపాలించి అన్ని రంగాలలో భ్రష్టు పట్టించి అప్పుల పాలు చేసి దారి తప్పిన పరిపాలనను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర



వ్యవసాయ శాఖ నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీలోని లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన హాలియా నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.గత బీఆర్ఎస్



ప్రభుత్వ హయంలో దారి తప్పిన పరిపాలనను గాడిలో పెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఇందులో భాగంగానే రైతులకు రూ.2 లక్షల రూపాయల లోపు రుణాలను మాఫీ చేయడం జరిగిందని ఇప్పటివరకు రూ. 18000 కోట్ల రూపాయలను రైతుల అకౌంట్లో జమ చేశామని తెలిపారు.ఈనెల ఆఖరి వరకు నాలుగు లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో జమ చేస్తామని చెప్పారు.రూ.2 లక్షలకు పైగా రుణాలు తీసుకున్న రైతులందరికీ డిసెంబర్ 9 సోనియాగాంధీ పుట్టినరోజు లోపు పూర్తి చేస్తామని దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తమ ప్రభుత్వం ఏకకాలంలో రూ.31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పారు

.రైతులు కేవలం వరి పంట పైనే ఆధారపడకుండా ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేయాలని సూచించారు.ఆయిల్ ఫామ్ తోటలలో అంతర పంటలు సాగు చేసి రైతులు లాభాలు పొందవచ్చు అని,అంతేగాక ప్రభుత్వం ఆయిల్ ఫామ్ తోటలకు ఎకరాకు రూ.50 వేల రూపాయల సబ్సిడీ సైతం అందిస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రం ఆయిల్ పామ్ లో దేశంలోనే నెంబర్ వన్ గా ఉండాలని ఆకాంక్షించారు.

రోడ్లు భవనములు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రతినెల మొదటి తారీకునే జీతం అందిస్తున్నామని తెలిపారు.గత పది సంవత్సరాలుగా ఎస్ఎల్బీసీని పట్టించుకోకుండా వదిలేసిన ఏఎం ఆర్సిని రూ 4600 కోట్ల నిధులు



మంజూరు చేశామని పనులు పూర్తి చేసి నీళ్ల అందిస్తామని చెప్పారు.గత ప్రభుత్వం రహదారులు వేసిన పాపాన పోలేదని అన్నారు.రోడ్లు పాడైపోయి ఇబ్బందులు పడుతున్న ప్రజలను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.516 కోట్లు రోడ్లకు కేటాయించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు.నాగార్జునసాగర్ నియోజకవర్గానికి అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని



తెలిపారు.

ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి పదవులు దక్కుతాయని తెలిపారు.కులమత బేధాలు తారతమ్యాలు లేకుండా పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ నూతన హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్,,వైస్ చైర్మన్,డైరెక్టర్లు పదవి బాధ్యతలు స్వీకరించిన వారు మార్కెట్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు.మార్కెట్ అభివృద్ధి కొరకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్,జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయవ్, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,కొండేటి మల్లయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,జడ్పిటిసిలు నందికొండ రామేశ్వరి,అబ్బిడి కృష్ణారెడ్డి,నూతన మార్కెట్ డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పదవులు ముఖ్యం కాదు... ప్రజాశ్రేయస్సుకె జీవితం అంకితం

### - కాంగ్రెస్ సీనియర్ నాయకులు తడక వెంకటేశ్వర్లు

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 16(ప్రజాజ్యోతి)



నాకు పదవులు ముఖ్యం కాదు... ప్రజాశ్రేయ–స్సుకె నా జీవితం అంకితం అని కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటనని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తడక వెంకటేశ్వర్లు అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తడక వెంకటేశ్వర్లు ఇటీవల తన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి డిసిసి అధ్యక్షులకు తన రాజీనామా లేఖను పంపించారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని అధికారం ఉన్నా లేకున్నా కార్యకర్తలను కాపాడుకుంటూ వారి మంచి చెడులు చూసుకుంటూ కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ వస్తున్నానని అధికారంలో లేనప్పుడు కష్టపడి కార్యకర్తలు అందరినీ కలుపుకుపోయి వారి బాగోగులు చూసుకుంటూ గత ఎన్నికల్లో ఎమ్మెల్యే కుంభంను గెలిపించుకున్నామని,ఇప్పుడు అధికారంలోకి రాగానే కొత్తగా గ్రూప్ రాజకీయాలు మొదలయ్యాయని కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు లేకుండా పోయిందని ఆయన అన్నారు. ఏనాడు పదవుల కోసమో పని చేయలేదని పదవులు వచ్చినా రాకున్నా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని ఆయన అన్నారు.పార్టీ మంచి కోసమే నేను రాజీనామా చేశానని నా రాజీనామాతో నైనా మండలంలో గ్రూపులు లేకుండా చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నాకు మద్దతుగా రాజీనామా చేసిన కాంగ్రెస్ నాయకులు తిరిగి వారి రాజీనామాలను వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోగ భానుమతి విష్ణు కాంగ్రెస్ పార్టీ నాయకులు తడక రమేష్,కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ కుక్క కుమార్ మెరుగు శశికళ గ్యార సందీప్ జింకల జై సూర్య బిజిల్ కుమార్ చెన్నబతని చిన్న యాదగిరి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

